కర్నూలు | నంద్యాల
వార్త
25 మార్చి, 2024 సోమవారం పేజీలు 4

## తెదేపాను గెలిపించేందుకు ప్రజలు సిద్ధం... : టీజీ భరత్



**కర్నూలు న్యూసిటీ, మార్చి 24, ప్రభాతవార్త:** రానున్న ఎని న్నకల్లో తెదేపాను గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని కర్నూలు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. నగరంలో 45, 46 వార్డుల పరిధిలో టీజీ భరత్ భరోసా యాత్ర కార్యక్రమం చేపట్టారు. ఉమాదేవి ఆసుపత్రి వద్ద నుండి యాత్రను ప్రారంభించి ఇంటింటికి వెళ్లి చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక అందించే సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి వివరిస్తు కరపత్రాలు పంపిణి చేశారు. కర్నూలు పరిస్థితులను గురి ్తంచి స్వయంగా రూపొందించిన ఆరు గ్యారెంటీ కరపత్రాలను అందేశారు. కర్నూలు సమస్యలు ఎన్నో ఉన్నాయన్నారు. ప్రజలు అలోచించి సరైన వ్యక్తికి ఓటు వేయాలని కోరారు. సమస్యలు తీర్చలేని నాయకులను నిలదీయాలన్నారు. తనను గెలిపిస్తే అన్నిరం గాల్లో కర్నూలును ముందుంచుతానన్నారు. చంద్రబాబు విజన్ వల్లే హైదరాబాద్ మహానగరంగా ఎదిగిందన్నారు. ఏపీకి ఆయన అవసరం ఎలా ఉందో కర్నూలుకు కూడ తన అవసరం అంత ముఖ్యమని భరత్ అన్నారు. ఒకవైపు అభివృద్దిని పరుగులుపెట్టిస్తునే మరోవైపు ప్రజలకు మెరుగైన సంక్షేమ పథకాలు అందిస్తామని చెప్పారు. తమ ప్రభుత్వం వస్తే ఐదు సంవత్సరాల్లో 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా తమవిధానాలు ఉంటాయన్నారు. ఈప్రభుత్వంలో వాలంటీర్లకు రూ.5 వేలు ఇచ్చి మాయచేస్తున్నారని తమ ప్రభుత్వం వస్తే వాలంటీర్లకు ఇంతకంటే మెరుగైన భవిష్యత్తు అందిస్తామని భరోసా ఇచ్చారు. 45వవార్డు సీనియర్ నాయకులు సుంకన్న, వీరశైవ లింగాయత్, రాష్ట్ర నాయకులు శివరాం, రవి, ప్రభాకర్, సుందర్‌రాజు, మధు,వెంకటేష్,నాగరాజు, రాముడు, చౌదరి, 46వ వార్డుకు చెందిన టిడిపి నాయకురాలు సంజీవలక్ష్మీ, మధుబాబు నాయుడు, డిష్ బాషా, రాజ్‌కుమార్, ప్రదీఫ్, నరసింహులు, శ్రీనివాసులు,విజయ్, లక్ష్మీదేవి మహిళా నాయకురాలు, ఇంచార్జీలు పాల్గొన్నారు.

## తిక్కారెడ్డికి కాంగ్రెస్ నేతలు.. గాలం..!

- ఇండిపెండెంట్‌గా కానీ..కాంగ్రెస్ నుండి కానీ.. పోటీ చేయాలని అనుచరుల ఒత్తిడి..
- తిక్కారెడ్డిని బుజ్జగిస్తున్న టిడిపి జిల్లా అధ్యక్షులు బిటి నాయుడు
- ఇంకా టిడిపి టికెట్ కోసం ఎదురుచూస్తున్న తిక్కారెడ్డి
- చీలిక దిశగా పెద్దకడుబూరు మండల టిడిపి



టిడిపి ఇంచార్జ్ తిక్కారెడ్డికి మంత్రాలయం టికెట్ దక్కకపోవడంతో ఆయన అనుచరులు ఎలాగైనా అధిష్టానం పునరాలోచించి తిక్కారెడ్డికి టిడిపి టికెట్ ఇవ్వాలని ఒకపక్క ఆందోళనలు చేస్తూ మరోపక్క టిడిపి పెద్దలను ఒప్పించే ప్రయత్నం చేస్తున్నారు. మంత్రాలయం నియోజకవర్గంలో బలమైన రాజకీయ నేతగా గుర్తింపు పొందిన తిక్కారెడ్డిని తమ పార్టీలో చేర్చుకునేందుకు కాంగ్రెస్ నేతలు గాలం వేస్తున్నట్లు సమాచారం. టిడిపి టికెట్ కోసం చివరి క్షణం వరకు వేచిచూడాలని టికెట్ రాని పక్షంలో ఇండిపెండెంట్‌గా కానీ..కాంగ్రెస్ నుండి కానీ..పోటీకి సిద్ధం కావాలని ఆయన అనుచరులు ఒత్తిడి తీసుకొస్తున్నట్లు తెలుస్తుంది.

2లో

పెద్దకడుబూరు, ప్రభాతవార్త :

## శ్రీశైలదేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ చైర్మనా.. మజాకా...!

**: అనుభవించు రాజా.. కారులో శికారుకెళ్దామా..?**

సోమ్ము ఒకరిది,సోకు మరోకరిది...! అన్న చందంలా శ్రీశైలం ధర్మకర్తల మండలి చైర్మన్ తీరు సాగిందని క్షేత్రంలో విమర్శలు వినబడుచున్నాయి. శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంకు తెలుగు రాష్ట్రలేకాకుండా ఇతర రాష్ట్రల నుండి కూడా భక్తులు శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనబాగ్యం కోరకు తరలివస్తు మ్రొక్కులు చెల్లించుకుంటారు.ఈ నేపథ్యంలోనే కొందరు భక్తులు బంగారు,వెండి,నగదు,వాహనాలు,విరాళాలు తదితర రూపంలో విరాళాలు అందిస్తుంటారు.ఈ నేపథ్యంలోనే తిరుపతికి చెందిన ఓ భక్తుడు యం.జి ఆస్టా కారు శ్రీశైలదేవస్థానంకు గత ఏడాది నవంబర్ మాసంలో ఆరవ తేదిన విరాళంగా అందజేసారు.ఈ యొక్క వాహనం దేవస్థానం పనుల నిమిత్తం వినియేగంచేందుకు అవకాశాలు ఉన్నాయి.దాత ఇచ్చిన వాహానంపై ధర్మకర్తల మండలి ఆధ్యక్షుల వారి కన్నుపడింది.ఇక ఎముంది అనుకున్నదే తరువు అయ్యవారు అధికారులను అదేశించారో ఎమో మరి...? హుటాహుటిన దేవస్థానంకు విరాళంగా ఇచ్చిన కారు చైర్మన్ హోదాలో ఉన్నా సారువారు నవంబర్ నెల 18వ తేదిన స్వాదినం చేసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం.ఇక ఎముంది అనుభవించు రాజా...కారులో శికారుకేళ్లాదమా...? అన్న తీరులో రాకపోకలు సాగించారు.

• వివరాలు 2లో



**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి24, ప్రభాతవార్త**

ఈ కారు అయ్యావారే వాడదా...?లేక ఊరు దాటితేనే ఇంకా మరేవరైనా వాడారో...? అన్నది చూస్తే అదాత ఇచ్చిన కారు కాస్త ఓకోనోక దశలో ప్రమాదానికి కూడా గురిఅయినట్లు అప్పట్లో పుకార్లు శికార్లు చేసాయి.అ సంఘటన ఎందుకు..? ఎక్కడ...? ఎప్పుడు..ఎలా ..? జరిగింది అన్న విషాయాలు మాత్రం అంతా గోప్యంగానే ఉండిపోయాయి.చైర్మన్ హోదాలో దేవస్థానం నుండి రాకపోకలకు వాహనం అలవేన్సులు పుచ్చుకున్నరా...? లేదా అన్నది ప్రశ్నర్థాకం.వాహనం స్వాదినం చేసుకునేటప్పుడు దేవస్థానం నుండి ఉత్తర,ప్రత్యుత్తరాలు జరిగినట్లు విశ్వసనీయ సమాచారం.అదే విదంగా దేవస్థానం అబివృద్ధి కార్యక్రమాలకు సంబందించి సమావేశాలు నిర్వహించే టప్పుడు వారికి కావాల్సి న వసతిని 2,3 రోజులపాటు కేటాయించేందుకు అవకాశం ఉన్నట్లు సమాచారం. అయితే ఇందుకు విరుద్ధంగా ధర్మకర్తల మండలి చైర్మన్ ఎకంగా దాతల సహకారంతో నిర్మించి ఓ కాటేజిని పదివి కాలం ఉన్నంత సమయంలో శాశ్వతంగా స్వాదినం చేసుకున్నట్లు క్షేత్రంలో చర్చానీయాంశంగా మారింది.

## మాజీ ఎమ్మెల్యే ఐజయ్యను కలిసిన వైకాపా నాయకులు



**నందికొట్కూరు,మార్చి 24,ప్రభాతవార్త:** తన కుమారుడు ఎక్కలదేవి చంద్రమౌళికి పార్టీ అధిష్టానం టికెట్టు ఇవ్వక పోవడంతో మాజీ ఎమ్మెల్యే ఎక్కలదేవి ఐజయ్య ఆయన కుమారుడు కొంత అసంతృప్తితో ఉండడంతో ఆదివారం వైకాపా నంద్యాల, కర్నూలు జిల్లా రీజినల్ కో-ఆర్డినేటర్ మాజీ మంత్రి రామసుబ్బారెడ్డి, ఏపి శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి ఐజయ్యను ఆయన స్వగృహంలో కలిసారు. ఈ సంధర్బంగా పార్టీ విషయలు చర్చించి సార్వత్రిక ఎన్నికల్లో వైకాపా యం.పి. ఎమ్మెల్యే అభ్యర్థుల విజయానికి ఎక్కలదేవి కుటుంబం సహకరించాలని వారు కోరారు. వైకాపా నాయకులు శ్రీమతి సువర్ణమ్మ, పబ్బతి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డీజిల్ ట్యాంకర్‌ను.. ఢీ కొట్టిన కారు

**- ఒకరు మృతి , ముగ్గురి తీవ్రగాయాలు**





**పాములపాడు,మార్చి 24,ప్రభాతవార్త:** మండల కేంద్రం సమీపంలోని రుద్రవరం గ్రామ సమీపంలోని కేజి రోడ్డుపై ఆయిల్ ట్యాంకర్‌ను కారు ఢీ కొనడంతో రవీంద్రానాథ్ రెడ్డి అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా మరో ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఆదివారం కర్నూలుకు చెందిన రవీంద్రానాద రెడ్డి కుటుంబం శ్రీశైలం వెళుతుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. ఆయిల్ ట్యాంకర్‌ను క్రాస్ చేస్తుండగా ప్రమాదం జరగడంతో రవీంద్రానాథ్ మృతి చెందగా ఆయన తండ్రి రామ తిమ్మారెడ్డి, భార్య సంధుజ,కూతరు లోహితచైత్రరెడ్డిలకు తీవ్ర గాయాలకు గురి అయ్యారు. క్షతగాత్రులను 108లో ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు

**- ఎన్నికలు ప్రశాంతవాతావరణంలో జరిగేలా చూడాలి**



**నంద్యాల క్రైం, మార్చి 24, ప్రభాతవార్త:** ప్రజాశాంతి భద్రతలకు భంగం కలిగిస్తే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని ట్రబుల్ మంగర్స్ ఉన్నట్లయితే వారిపై బైండోవర్ కేసులు నమోదు చేయాలని జిల్లా ఎస్పీ కె రఘువీర్‌రెడ్డి అదేశించారు. ఆదివారం జిల్లా ఎస్పీ కార్యాయంలో సబ్‌డివిజన్ పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా ఓటు ఉపయోగించుకునేందుకు చర్యలు తీసుకోవాలని అదేశించారు. ఎన్నికలు ప్రశాంతవాతవరణంలో జరిగేలా చూడాలని అధికారులకు సూచనలు ఇచ్చారు. జిల్లాలో ఏవిధమైన ర్యాలీలు, సభలు, సమావేశాలు, ఊరేగింపులు ఉంటే సంబంధిత అధికారుల అనుమతి తీసుకోవాలని అదేశించారు. లౌడ్ స్పీకర్లు ఉపయోగించరాదని అనుమతులు తీసుకోవాలన్నారు. ప్రచారాలకు ఉపయోగించే వాహనాలు ఎన్నికల నిబంధనలకు లోబడి ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాంత, కుల మత బేదాలను రెచ్చగొట్టె విధంగా ప్రవర్తించినా అట్టివారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అదేశించారు. ఎన్నికల నియమ నిబంధనలు ఏవరు ఉల్లంఘించిన నిష్పక్షపాతంగా చట్టప్రకారం చర్యలు తీసుకో వాలన్నారు. పోలీస్‌స్టేషన్‌పరిధిలో చెక్‌పోస్టులపై నిరంతరం నిఘా ఉంచి నగదు, అక్రమ మద్యం, గంజాయి, ఇతర నిషేధిత వస్తువులు అక్రమ రవాణా జరగకుండా చర్యలు తీసుకోవా లన్నారు. ప్రస్తుతం క్రికెట్ ఐపిఎల్ మ్యాచ్‌లు జరుగుతున్న నేపథ్యంలో క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. ప్రజలందరు నిష్పక్షపాతంగా, నిర్భయంగా తమ ఓటుహక్కును వినియోగించుకునేందుకు ప్రశాంతవాతావరణం కల్పించాలన్నారు.

## అంతరాలను తొలగించే.. స్నేహాభావం.. హోలీ..!



- రంగుల..హోయల హోళీ..
- రంగుల ఎంపికలో జాగ్రత్తలు తప్పనిసరి
- రసాయనిక రంగులకు దూరంగా ఉండాలంటున్న వైద్యులు..
- పసుపు నీళ్లు చల్లుకోవడం ఉత్తమం..
- నేడు రంగుల పండుగ హోళీ..

2లో

"హోళీ అంటేనే రంగుల పండుగ.. కుల, మత, పేద, ధనిక, తారతమ్యాలు లేకుండా సమానతల ఔన్నత్యాన్ని చాటే పండుగే హోళీ.. పూర్వం ఈ పండుగను వసంత కామ మహోత్సవం అని పిలిచేవారు.. మనసులో దురహంకారాన్ని కాముడి రూపంలో దగ్ధం చేసే పండుగగా.. ప్రకృతి మనిషికి మంచి నేస్తాన్ని చూపే వర్ణ చిత్రంగా హోళీని జరుపుకుంటారు.. ఈ పండుగను ప్రతి సంవత్సరం ఫాల్గుణ శుద్ధ పౌర్ణమి రోజు జరుపుకుంటారు.. ఈ రోజు ఊరువాడా పిల్లాపెద్ద ఆనందోత్సాహాల కేరింత మధ్య రంగులద్దుకుంటూ మునిగి తేలుతారు.. వసంతానికి ఆహ్వానించే సందర్భంలో వచ్చేదే హోళీ.. కాగా ఆదివారం రాత్రి గ్రామాల్లో కామదహనం కార్యక్రమాన్ని నిర్వహించారు.. నేడు సోమవారం రంగుల పండుగ.. హోలీ పర్వదినాన్ని జరుపుకొనేందుకు జిల్లా ప్రజలు సిద్ధమయ్యారు".. ఆనందాల హోళీ.. విషాదాల కేళీ కాకుండా ఉండేందుకు సహజసిద్ధమైన రంగులను వినియోగించాలని, రసాయనాలు కలిపిన వాటిని వాడొద్దని వైద్యులు సూచిస్తున్నారు.. రసాయనిక రంగులు పొరపాటున కళ్లలో పడితే చాలా ప్రమాదమని హెచ్చరిస్తున్నారు.. పసుపు రంగు నీళ్లు చల్లుకోవడం ఉత్తమైనదిగా పేర్కొంటున్నారు..

కోసిగి, ప్రభాతవార్త :

## కలియుగ దైవం ఎదుటే కుటుంబ సభ్యులకు మాటిచ్చి మోసం చేసిన వ్యక్తి ఆర్థికమంత్రి

- 400 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపిలో చేరిక
- మే 13న ఉత్తర చూసి ఎత్తుర గంప అన్నదే వైసీపీ గతి
- రాజకీయాన్ని రెచ్చగొడితే మరోలా ఉంటుంది
- డోన్ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి





**బేతంచెర్ల, మార్చి 24, ప్రభాతవార్త:** తాను విశ్వాసం కలిగిన వ్యక్తినని చెప్పకుంటున్న ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ సాక్షాత్తు కలియుగ దైవం వెంకటేశ్వరస్వామి సాక్షిగా కుటుంబ సభ్యులకు మాట ఇచ్చి మోసం చేసిన వ్యక్తి అని ఇక రాష్ట్రంలో మే 13న ఉత్తర చూసి ఎత్తుర గంప అని రైతులు చెప్పె సామేత వైసీపీకి పట్టబోయే గతి అని రాజకీయాన్ని రాజకీయంగా కాకుండా రెచ్చగొడితే మరోలా చూడాల్సి వస్తుందని గుర్తించుకోవాలి బుగ్గన అంటూ డోన్ టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి అన్నారు. ఆదివారం టిడిపి పట్టణ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్న లక్ష్మీ ఇంటి అవరణలో బుగ్గన దాయాది మాజీ ఎంపిటిసి బుగ్గన ప్రభాకర్‌రెడ్డి టిడిపిలోకి చేరే కార్యక్రమానికి మాజీ మంత్రి, ఎమ్మెల్సీ కెఈ ప్రభాకర్‌తో కలిసి ఆయన హాజరయ్యారు. అనంతరం మండల కన్వీనర్ యల్ల నాగయ్య ఇతర నాయకులతో కలిసి మాజీ ఎంపిటిసి బుగ్గన ప్రభాకర్‌రెడ్డితో పాటు పట్టణానికి చెందిన పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలను బుగ్గానిపల్లె, కొలుముల పల్లె గ్రామాలకు చెందిన వైసీపీ కార్యకర్తలకు కండువా కప్పి టిడిపిలోకి ఆహ్వానించారు. అనంతరం కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి, కెఈ ప్రభాకర్‌లు మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ కోట్ల, కెఈ కుటుంబాలు ప్యాక్షన్ చేయడంతో నియోజకవర్గాల్లో ఎన్నో కుటుంబాలు నష్టపోయాయని చెబుతున్న ఆరోపణలు నిరూపించగలిగితే దేనికైనా తాము సిద్ధమని సవాల్ విసిరారు. నోరుంది కదా అని నోటికొచ్చినట్లు మాట్లవద్దని కామన్‌సెన్స్ ఉండి మాట్లాడాల్సిందని గుర్తుంచాలన్నారు. రాజకీయాన్ని రాజకీయంగా చేస్తే బాగుటుందని లేకపోతే రెచ్చగొట్టె మాటలు మాట్లాడితే నీవు అన్నట్లుగానే కోట్ల, కెఈ కుటుంబాలు అంటే ఏమిటో తెలియజెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు. రాష్ట్రంలో 30 సంవత్సరాల క్రితమే రాజకీయాల్లో ఒకస్థాయిలో ఉన్న కెఈ, కోట్ల కుటుంబాలు సంపాదన మొదలుపెట్టి వుంటే ఈరోజు కోట్ల రూపాయలు సంపాదించేవారమని తమకు అలాంటి ఉద్దేశం లేదని కేవలం ప్రజాసేవతోనే రాజకీయం చేస్తున్నామన్నారు. ఇప్పటికైనా తాము రాజకీయాల్లో ఏమి సంపాదించామో బహిర్గతం చేయడానికి సిద్దమన్నారు. నీవు, మీ ముఖ్యమంత్రి సంపాదించింది బయట పెట్టడానికి సిద్దమా అని సవాల్ విసిరారు.

2లో

## ఒక్క చాన్సు పేరుతో జగన్‌ను, కూటమిపేరుతో వస్తున్న బాబును ఓడించండి

**- జిల్లా కాంగ్రెస్ పార్టి అద్యక్షులు లక్ష్మినరసింహాయాదవ్**



**కోవెలకుంట్ల,మార్చి 24,ప్రబాతవార్త** ఒక్క చాన్సుపేరుతో రాష్ట్రాన్ని అతలాకుతలము చేసిన వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిని చివరి సారి అంటు కూటమి పేరుతో వస్తున్న బాబును ఓడించాలని నంద్యాల జిల్లా కాంగ్రెస్ పార్టి అద్యక్షులు నరసింహయాదవ్ పిలుపు నిచ్చారు. అదివారము మండల కేంద్రమైన కోవెలకుంట్ల పట్టణంలోని బనగానపల్లె కాంగ్రెస్ పార్టి ఇంచార్జి గూటంబాలుయాదవ్ అద్యక్షతన విలేకర్ల సమవేషము నిర్వహించారు. ఇందులో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ పార్టి అద్యక్షులు నరసింహయాదవ్ మాట్లాడుతూ ఒక్క చాన్సు పేరుతో రాష్ట్రాన్ని అతలాకుతలము చేసిన జగన్‌ను అలాగే కూటమి పేరుతో వస్తున్నబాబుకు ఓటర్లు తగిన గుణపాఠము చెప్పాలని కోరారు. పె ట్రోలు డీజల్ ధరలు పెంపుతో సామాన్యుడి బ్రతుకు దర్భరము చేశారని అలాగే ఎపికి ప్రత్యేక హోదా రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజి సాదించడముతో చంద్రబాబు నాయుడు పూర్తిగా విఫలము అయా ్యడని నమ్మి జగన్‌మోహన్‌రనెడ్డికి ఓటుల వేస్తే ప్రజల గుండెలపై పిడి గుద్దులు గుద్ది మోసపూరిత పార్టి బిజేపికి చెక్కభజన చేస్తున్న జగన్‌ను ఓడించాలని కోరారు. అలాగే బిజేపితో జతకట్టి చివరకు ఉద్యోగుల జీతాలు ఇవ్వలేని జగన్ ప్రభుత్వంను ఓడించాలని పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో ఖాలీగా ఉన్న రెండు లక్షల 40వేల పోస్టులు భర్తి చెయ్యని జగన్‌ను ఇంటికి పంపడానికి ఉద్యోగులు సిద్దంగా ఉన్నారని చెప్పారు.ఈ2024 ఎన్నికలల్లో కాంగ్రెస్ పార్టి యంపి అభ్యర్థులను గెలిపిస్తే ఎపికి ప్రత్యేక హోదాపై మొదటి సంతకము చేయడానికి ప్రదాని అభ ్యర్థి రాహుల్ గాందీ సిద్దంగా...

2లో

## 10పరీక్షల్లో విద్యార్థులకు అదనపు బుక్కులెట్.. నిరాకరణ..!

**కోవెలకుంట్ల, మార్చి 24,ప్రభాతవార్త** 10పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థినీ విద్యార్థులు సిబ్బంది అదనపు బుక్కులేట్ నిరాకరిస్తున్నారని విద్యార్థులు అంటున్నారు. ఈనెల 18వ తేది నుండి 10వ తరగతి పరీక్షలు అరంభము అయిన విషయం విదితమే అందులో బాగంగా జిల్లా వ్యాప్తంగా 134 సెంటర్లలో విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. కోవెలకుంట్ల ప్రభుత్వం పాఠశాల యందు పరీక్షలు రాస్తున్న విద్యార్థినీ విద్యార్థులుకు 4 రూముల్లో ఇన్విజిలెటర్సు వారికి అదనపు బుక్కులెట్ ఇవ్వడము లేదని అంటున్నారు. సహజంగా బుక్కలేట్‌లో 12 పేజీలు ఉంటాయి అవి పూర్తి అయితే అదనపు బుక్కు లెట్ ఇవ్వాలి కాని కోవెలకుంట్ల ప్రభుత్వ పాఠశాల్లో కొందరు ఉపాధ్యాయులు విద్యార్థులకు అదనపుబుక్కులేట్ ఇవ్వడానికి నిరాకరిస్తున్నారని విద్యారుథలు వారి తల్లిదండ్రులు వాపోతున్నారు. ఈ విషయంపై సంబందిత విద్యాశాఖ అదికారుల కలుగు చేసుకుని మంగళవారము జరిగే పరీక్షలకైనా అదనపు బుక్కులెట్ ఇచ్చే విదముగా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. లేకపోతే పాఠశాల ఎదుట దర్నా చేయాల్సి వస్తుందని వారు అంటు అంటున్నారు.

## స్థంభించిన.. ట్రాఫిక్..!

**: రెండు గంటల వ్యవదిలో పైపులైన్ పూర్తి**

**: పైపులకు రక్షణ ఏది**



**నందికొట్కూరు,మార్చి24, ప్రభాతవార్త:** ఏళ్ళ తరబడి ఉండాల్సి న పైపులైన్ కాంట్రాక్టర్ తనకు ఉన్న పలుకుబడితో దాదాపు రెండు గంటల వ్యవధిలో జేసిబి ద్వారా గుంతలు తీసి పైపులైన్ పూర్తి చేసి చేతులు దులుపుకోవడంతో తీవ్ర చర్చనీయాంశం అయింది. రోడ్డు వెడెల్పు చేసేందుకు తమకు ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకుండానే పనులు చేయడంపై దుకాణల యజమానులు పైపులైన్ పనులను అడ్డుకున్నారు. దీంతో కాంట్రాక్టర్ తనకు ఉన్న పలుకుబడి ద్వారా ఎవరి ఆక్షేపణలు లెక్క చేయకుండా పొట్టి శ్రీరాములు విగ్రహం నుండి హాస్టల్ వరకు గంటల వ్యవధిలోనే గుంతలు తీయించి పైపులను వేసి పూడ్చివేశారు. కనీసం పైపుల భద్రత కోసం ఇసుకను కూడ వేయకుండా రాళ్ళురప్పలతో పూడ్చివేడం పట్ల పట్టణ ప్రజలు తీవ్రంగా చర్చించుకుంటున్నారు. ఇంత జరుగుతున్న సంభందిత అధికారులు అటువైపు కన్నెత్తి కూడ చూడక పోవడం పట్ల పలుఅనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఏ అధికారిని అడిగిన నీటి సరఫరా కోసం అంటున్నారేగాని అవి ఎక్కడి నుండి ఎక్కడి వరకు అని స్పష్టత ఇవ్వడంలేదు.

# అంతరాలను తొలగించే..స్నేహాభావం..హోళీ..!

(మొదటి పేజీ తరువాయి ) : పేద, ధనిక తారతమ్యాలు వదిలేసి..మనసులోని బాధలన్నింటినీ రంగులతో కడిగేసే మధుర క్షణాలు రానే వచ్చాయి.. ప్రతిరోజు ఎన్నో ఒత్తిళ్లు, కేరీర్ లక్ష్యాలను చేరుకోవడం కోసం ఉరుకులు, పరుగులు..ఇలా ఏడాదంతా టెన్షన్..టెన్షన్‌గా గడిచిపోయే ప్రజల జీవితంలో సప్తవర్ణాల శోభను అద్దేందుకు రంగుల కేళీ హోళీ వచ్చేసింది.. ఈ నేపథ్యంలో ఆనందాల హోళీ.. విషాదాల కేళీ కాకుండా ఉండేందుకు సహజసిద్ధమైన రంగులను మాత్రమే వినియోగించాలని వైద్యులు సూచిస్తున్నారు..

**హోళీ పురాణం:** హోళీ పుట్టుక గురించి పురాణ గాథలు అనేకం ఉన్నాయి.. అందులో ఒకటి మాత్రం అందరూ చెప్పుకునే పురాణ గాథ ఒకటి ఉంది. 'హోలిక' అనే రాక్షసి తాను నివసించే పరిసరాల్లోని పిల్లలను ఎత్తుకుపోయి తినేసేదట.. దీంతో ఆ ప్రాంత ప్రజలంతా ఏకమై పిల్లల రాక్షసి హోలికను పట్టుకుని చంపాలని నిర్ణయించుకున్నారట.. ఒకరోజు కాపు కాసి ఆ ప్రాంత ప్రజలు మూకుమ్మడిగా హోలిక రాక్షసిని పట్టుకుని కాల్చి చంపారట.. అలా నాటి నుండి ఏటా హోలిక పేరిట హోళీ పండుగ జరుపుకుంటారని ప్రతీతి.. హోలి ముందు రోజు కట్టెలను ఒకచోట చేర్చి కామప్పను దహనం చేస్తే హోలిక రాదని నమ్ముతారు..

**సహజ రంగులతోనే ఆనందం:**
సాధారణంగా హోళీ ఆడిన తర్వాత చాలా మందికి ఇబ్బంది పెట్టేది చర్మ సమస్యలు.. ఇందుకు కారణం రంగుల్లో ఎక్కువ మోతాదులో రసాయన పదార్థాలు కలిసి ఉండడమే.. ఈ తరహా రంగులు శరీరంపై ఎక్కువసేపు ఉంటే చర్మ సంబంధ సమస్యలు తలెత్తుతాయని వైద్యులు చెబుతున్నారు.. ఇక ఈ తరహా రంగులు పొరపాటున కళ్లలో పడితే చాలా ప్రమాదం కూడా.. అందుకే హోళీ ఆడే సమయంలో ఎంచుకునే రంగుల విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహారించాలని సూచిస్తున్నారు.. వీలైనంత వరకు రసాయనాలు కలిసిన రంగులకు దూరంగా ఉండాలంటున్నారు.. వీటికి బదులుగా సహజ సిద్ధంగా తయారైన రంగులను హోళీ కోసం ఎంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.. పసుపు రంగు నీళ్లు చల్లుకోవడం ఉత్తమమైనదిగా శుభ్రప్రదంగా ఉంటుందని తెలుపుతున్నారు..

రంగులను కలిపే నీటి విషయంలో జాగ్రత్త:-
ఏదో దొరికిన నీటితోనే రంగులను కలపడంతో పాటు ఒకసారి చల్లుకున్న రంగునీటిని మళ్లీ సేకరించి తిరిగి అదే నీటిని పైపుల ద్వారా పంపుతుంటారు.. ఇలాంటి నీటితో చర్మవ్యాధులు వచ్చే అవకాశాలు ఉంటయనేది వైద్యుల హెచ్చరిక.. వేసవిలోకి ప్రవేశించిన నేపథ్యంలో తాగునీటి ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి.. ఈసమయంలో హోళీ పేరిట నీటిని వృధా చేయరాదని జలవనరుల నిపుణులు కోరుతున్నారు..

## శ్రీశైలదేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ చైర్మనా.. మజాకా...!

(మొదటి పేజీ తరువాయి ) : అదే విధంగా తాను ఊరు దాటి వెళ్లిన శ్రీశైలంకు వచ్చే తమా అనుకున్నావారికి కూడా విడిదిగా ఉపయేగించుకున్నారని ఆరోపణలు ఉన్నాయి.అ యొక్క కాటేజి ఒకరోజు బాడుగ దేవస్థానం వారు భక్తులకు ఇస్తే ఏడు నుండి ఎనిమిది వేల రూపాయాల వరకు ఉంటుందని తెలుస్తుంది.ఈ విధంగా కాటేజి సోమ్మును లెక్కిస్తే రెండు సంవత్సరాల గడువులో లక్షల రూపాలయల్లో దేవస్థానం అదాయానికి గండిపడినట్లే.కాటేజిని స్వాదీనం చేసుకున్న వారు దేవస్థానం కు ఏమైన వసతి అద్దే ఏమైన చెల్లించారా...? అన్న విషాయాలు కూడా వెలుగు చూడాల్సి ఉంది.ఈక్రమంలోనే దేవస్థానంలో క్షేత్రపాలనాధికారిగా ఉండే అదికారి సైతం తాను ఉంటున్న కాటేజికి అద్దే చెల్లించడం జరుగుతుంది.దేవస్థానంకు అదాయం సమకూర్చి,అబివృద్దికి దోహదపడమని ప్రభుత్వం ధర్మకర్తల మండలి నియమిస్తే భక్తుల సోమ్ముతో అందించిన వాటిని,దాతల సహకారంతో ఉన్న వసతి సౌకర్యాలను జల్జాచేయడం అన్నది ఇదే ఎక్కడి న్యాయం అంటున్నారు క్షేత్రవాసులు.సేవాబావం అన్నది ఎక్కడ పాటించారు అన్నది విమర్శలు వేల్లువేత్తుతున్నాయి.రెండు సంవత్సరాల కాలంకు సంభదించి శాశ్వత వసతి సౌకర్యం చైర్మన్ హోదాలో కల్పించమని ప్రభుత్వం ఏమైన దేవదాయశాఖకు అదేశాలు జారిచేసిందా...? అనే విషాయాలు వెల్లడికావాల్సి ఉంది.ధర్మకర్తలే దారితప్పి ఒకరి మీదా ఒకరు పాలనపరమైన అంశాలలో కలుగజేసుకోని తమ పెత్తనం చెలాయించే విధంగా చేసారని క్షేత్రంలో వాదనలు ఊపందుకున్నాయి.ధర్మకర్తలు అంటే ధర్మన్ని కాపాడాల్సింది పోయి అధర్మంగా వ్యవహరించి మల్లన్న ఆదాయంకుఎసురు పెట్టినట్లు...? క్షేత్రంలో కొడై కూస్తున్నారు క్షేత్రవాసులు.

## కలియుగ దైవం ఎదుటే కుటుంబ సభ్యులకు మాటిచ్చి మోసం చేసిన వ్యక్తి ఆర్థికమంత్రి

(మొదటి పేజీ తరువాయి ) :
ఇకనైనా రాజకీయాలను ప్రజాసేవకే వినియోగించాలని హితవు పలికారు. పార్టీలో చేరిన ఏవరు కూడ అక్రమ కేసులకు బెదిరింపులకు భయపడవద్దని ఎప్పుడు కోట్ల, కెఈ కుటుంబాలు అండగా ఉంటాయని భరోసా ఇచ్చారు. అయా కార్యక్రమంలో టిడిపి నాయకులు కోట్ల గిరిధర్‌రెడ్డి, కోట్ల చిత్రమ్మ, మాధవిరెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ అకేపోగు వెంకటస్వామి, న్యాయవాదులు బి శ్రీనివాసులు, భాస్కర్‌రెడ్డి,భీమేశ్వర్‌రెడ్డి, పోలూరు వెంకటేశ్వర్‌రెడ్డి, రాఘవరెడ్డి, అంబాపురం సర్పంచ్ శ్రీనివాసులు యాదవ్, బుక్కాపురం సర్పంచ్ నాగరాజు, కౌన్సిలర్ పూజారి రామాంజనేయులు, జాకీరుల్లా బేగ్, తిరుమలేష్ చౌదరి, రంగారెడ్డి, మోహన్‌గౌడ్, నాగేశ్వర్‌రెడ్డి, మనోహర్, ఎరుకలిచెరువు శివ, జనసేన నాయకులు చల్లా మద్దిలేటి స్వామి, శ్రీకంటి మధు, వి నాగరాజు, పోలా మధు, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఒక్క చాన్సు పేరుతో జగన్‌ను, కూటమిపేరుతో వస్తున్న బాబును ఓడించండి

(మొదటి పేజీ తరువాయి ) :
ఉన్నారని చెప్పారు. కేంంద్రములో బిజెపి ప్రభుత్వం రాష్టంలో వైసిపి ప్రభుత్వం చమురు కంపెనీలు కలిసి ప్రజలపై ముప్పేట దాడి చేస్తున్నాయన్నారు. వంట గ్యాస్ పెట్రోల్ ,డీజల్ ధరలు అసాదారణ రీతిలో పెంచుతూ పోవడము శోచనీయన్నారు. డీజల్ దరలు సెంచరీ దాటిందని స్కూటర్లు, మోటారు బైకులు ట్రాక్టర్లు వాడాలంటేనే రైతులువణికి పోతున్నారని గృహిణులు వంట గదిలోకి పోవాలంటనే భయపడి పోతున్నారని చెప్పారు. అటోలు ట్యాక్సిలు, లారీలు బస్సుల పరిస్థితి దుర్భరమన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వడ్డింపులు వాయింపుల ప్రభుత్వాలుగా తయారు అయ్యాయన్నారు.కేంద్ర ప్రభుత్వం మంద్రగబ్బ తేలుగొండ పాత్రను సమర్దవంతముగా పోషిస్తున్నాయన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్నెటోలు ఉత్పత్తులపై ఎక్సైజ్ సుంకము పెంచి తన ఖజానా నింపకుంటుందని చమురు కంపెనీలు అంతర్ జాతీయ మార్కెట్ఓలో ముడి చమయురు ధనరలు పెరిగాయని సాకు చూపుతూ రక్తం రుచి మరిగిన పూలిలా ధన దాహంతో ధరలు పెంచి తమ ఖజానాను నింపుకుంటూన్నాయని అరోపించారు. కాం గ్రెస్ పాలనలో అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ ముడిచమురు ధర 145 డాలర్లు ఉన్నపుడు కూడా దేశములో లీటరు పెట్రోలు రూ 75లీటరు డీజల్ రూ 55 లకు వంటగ్యాస్ రూ 410కి సరఫరా చేసిందన్నారు ప్రస్తుము అంతరా .తీయ మార్కెట్‌లో బ్యారెల్ ముడిచమురు ధర రూ 112డాలర్లుగా ఉన్నది అరునెలల క్రిందట 30 డాలర్లగా మాత్రమే ఉండేదని కాని దేశంలో లీటరు పెట్రోల్ డీజల ధరలు సెంచరీ దాటాయని అన్నారు. వంట గ్యాస్ సిలెండరు దర రూ 1000 దాటడము దారుణమన్నారు. ఇది పట్టపగలు నిలువుదోపిడని అయన ద్వజమెత్తారు.తాము అదికారమోలోకి వస్తే కేంద్రములో పెట్రో ఉత్పత్తులపై వ్యాట్‌ను తగ్గించి అదనపు వ్యాట్‌ను రోడ్డు సెన్సును తీసేస్తాం.చమురు కంపెనీల ధన దహార్థిన్ని తగ్గిస్తామన్నారు. వంట గ్యాస సిలిండరును కాంగ్రెస్ ప్రభుత్వం అదికారములోకి వచ్చిన వెంటనే రూ 500లకే ఇస్తామన్నారు. అలాగే రైతులకు మూడ లక్షలు రుణమాఫీ చేస్తామని పెట్రో ఉత్పత్తులను జియస్‌టి పరిదిలోకి తెస్తామన్నారు. ఈరాష్ట్రానికి రావల్సిన హకెక్కులన్నీ ప్రత్యేక హోదా గాని రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజి గాని విభజన చట్టంలో ఉన్నటువంటి హామీలు నేరవేర్చలేని బిజెపితో పోత్తు పెట్టుకుని ప్రజలు బాబును అస్యహించుకుంటున్నారని చెప్పారు.జగనన్న చంద్రబాబును చిత్తు చిత్తుగా ఓడించడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని లక్ష్మినరపింహయాదవ్ చెప్పారు.

## తిక్కారెడ్డికి కాంగ్రెస్ నేతలు.. గాలం..!

(మొదటి పేజీ తరువాయి ) :
నియోజకవర్గంలో కోసిగి,కౌతాళం మండలాల్లో తిక్కారెడ్డితో వర్గ విభేధాలు ఉన్నా మంత్రాలయం,పెద్దకడుబూరు మండలాల్లో మాత్రం టిడిపి క్యాడర్ అంతా మొన్నటివరకు తిక్కారెడ్డి వెంటే నడిచింది. ఇటీవల పెద్దకడుబూరు మండలంలో మండలస్థాయి నాయకులు సమావేశం ఏర్పాటు చేసి పార్టీ సింబల్‌పై పోటీ చేసే వ్యక్తికే మన మద్దతు తెలపాలని ఏకగ్రీవ తీర్మాణం చేశారు. అయితే ఆ సమావేశానికి మండలంలో ఉన్న కొన్ని గ్రామాల ముఖ్య నాయకులు డుమ్మా కొట్టారు. మరుసటిరోజు తిక్కారెడ్డి ఏర్పాటు చేసిన సమావేశానికి చిన్న కడుబూరు,నౌలేకల్,ముచ్చుగిరి,గవిగట్టు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు హాజరై తిక్కారెడ్డికి మద్దతు తెలిపారు. అలాగే కంబలదిన్నె,జాలవాడి,హెచ్ మురవని,గంగులపాడు తదితర గ్రామ నాయకులు కూడా తిక్కారెడ్డికి టచ్‌లోకి వెళ్లినట్లు తెలుస్తోంది. దీంతో ఇప్పటివరకు ఏకతాటిపై ఉన్న పెద్దకడుబూరు మండల టిడిపి నాయకుల్లో చీలిక ఏర్పడే అవకాశం ఉందని ఆ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు వాపోతున్నారు. తిక్కారెడ్డిని బుజ్జగించేందుకు అధిష్టానం ఆదేశాల మేరకు టిడిపి జిల్లా అధ్యక్షులు బిటి నాయుడు రంగంలోకి దిగారు. అధిష్టానం ఆదేశాల మేరకు బిసి నేతకు మద్దతు తెలపాలని తిక్కారెడ్డిని బుజ్జగించినట్లు సమాచారం. దీంతో టిడిపి క్యాడర్ నేటికీ రాఘవేంద్రకు సపోర్టు చేయాలో.. తిక్కారెడ్డికి సపోర్టు చేయాలో..తెలియక తర్జనభర్జన పడుతున్నారు. టిడిపి మంత్రాలయం అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి కోసిగి,కౌతాళం మండలాల్లో పర్యటిస్తున్నా ఎమ్మెల్యే అభ్యర్థి హోదాలో పెద్దకడుబూరులో పర్యటించలేదు. అధిష్టానం సీటు మార్చి చివరి క్షణంలోనైనా తిక్కారెడ్డికే టికెట్ వస్తుందన్న భావనలో మరికొంతమంది టిడిపి నాయకులు వున్నారు. రెండుమూడురోజుల్లో తిక్కారెడ్డి టిడిపిలోనే కొనసాగుతారా..లేక కాంగ్రెస్ లోకి వెళతారా..లేదా స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేస్తారా..అనే దానికి తెరపడనుందని పలువురు చర్చించుకుంటున్నారు. ఇదే జరిగితే మంత్రాలయంలో త్రిముఖ పోటీ తప్పదని పలువురు అభిప్రాయపడుతున్నారు
.

## మండలంలో ఘనంగా మట్టల ఆదివారం వేడుకలు

**కొత్తపల్లి,మార్చి24,ప్రభాతవార్త :**
మండలంలో ఘనంగా మట్టల ఆదివారంవేడుకలు క్రైస్తవులు చర్చిలలో నిర్వహించారు. ఆదివారం మండలకేంద్రం కొత్తపల్లి,నందికుంట, దుద్యాల ,గువ్వలకుంట్ల, నందికుంట,ఎదురుపాడు,ముసలిమడుగు,ఎర్రమఠంఅయా గ్రామాలలో ఉదయం నుంచి మహిళలు,యువకులు,వృద్దులు మట్టలు తీసుకొని వీధుల వెంట ఊరేగింపుగా వేళ్లారు.అనంతరం కొత్తపల్లి ఫాస్టేట్ సంఘ కాపరి భరత్ బాబు క్రైస్తవుల ఉద్దేశించి దేవుని మాటలను వివరించారు.క్రైస్తవులకు ఉపవాస దినములు చాలా ప్రాముఖ్యమైనవ న్నారు.40 రోజులపాటు వారు ఉపవాస ప్రార్ధనలో పాల్గొంటారన్నారు. ప్రతి ఒక్కరూ మారు మనస్సు పొంది ఇతరుల పట్ల ప్రేమా పూర్వకంగా మెలగాలన్నారు.కార్యక్రమంలో పలు సంఘాల సంఘ కాపరులు,సేవకులు పాల్గొన్నారు.

## వైసీపీ అరాచకాలకు అధైర్యపడి ఆత్మహత్యలు చేసుకోవద్దు

– టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి



**బేతంచెర్ల, మార్చి 24, ప్రభాతవార్తః** రాష్టంలో జగన్‌మోహన్‌రెడ్డి తెచ్చిన భూ హక్కు చట్టం ద్వారా ఇబ్బందులు పడుతున్న రైతులు ఏవరు అధైర్యపడి ఆత్మహత్యచేసుకోవద్దని రెండు నెలల్లో మనందరి ప్రభుత్వం టిడిపి అధికారంలోకి వస్తే అందరి సమస్యలను పరిష్కరిస్తుందని టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు, టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి భరోసా ఇచ్చారు. ఆదివారం స్థానిక టిడిపి కార్యాలయంలో మండల కన్వీనర్ యల్లా నాగయ్య అధ్యక్షతన కోట్ల గిరిధర్‌రెడ్డితో కలిసి మాట్లాడారు. రాష్టంలో ఎక్కడా లేనివిధంగా భూ హక్కు చట్టం పేరుతో సొంత పొలాలకు సంబంధించి రిజిష్టర్ దస్తావేజులపై వ్యక్తుల బొమ్మలు, కొలతల కోసం ఏర్పాటు చేసిన రాళ్ళపై పార్టీల గుర్తుపెట్టుకోవడంతో పాటు రైతులకు జరిగిన అన్యాయంపై కోర్టులను సైతం అశ్రయించకుండా తెచ్చిన చట్టం ద్వారా కుటుంబాలు కుటుంబాలు ఆత్మహత్య చేసుకుంటున్నాయని టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు, డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి అన్నారు. ఈచట్టం వల్ల ఒట్టిమిట్ట గ్రామానికి చెందిన పాల సుబ్బారావుకు చెందిన 10 ఎకరాల భూమిని అధికార పార్టీ నాయకులు లాగేసుకోవడంతో ఎలాంటి నా ్యయం జరగకపోవడంతో ఆత్మహత్య చేసుకున్నారని ఇలాంటి ఘటనలకు కారణమైన భూ హక్కు చట్టాన్ని తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే రద్దుచేస్తుందన్నారు. కోర్టులను అశ్రయించకుండా భూ హక్కుచట్టం చేస్తే అధికార పార్టీ అధీనంలోనే ఉన్న అధికారులు సామాన్యులకు ఎలా న్యాయం చేస్తారని ఇది కేవలం అధికార పార్టీ భూదాహానికి నిదర్శనమని ఆయన అన్నారు. ఇటీవల విశాఖపట ్నంలో రూ.20 వేల కోట్ల విలువైన డ్రగ్స్ కంటైనర్ ఎన్నికల కమిషన్ కారణంగా బయటపడిందని ఇందులో ఎంపీ విజయసాయిరెడ్డి హస్తం ఉందని తెలుసో ్తందన్నారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ ఉండడం వల్ల ఈడ్రగ్స్ కంటైనర్ బయటపడిందని ఇంతకు ముందు విశాఖ రాజధాని అంటూ వైసీపీ నాయకులు తరలించిన డ్రగ్స్ కంటైనర్లు ఎన్ని ఎన్నివేల కోట్లు ఎన్నిచేతులు మారాయి అన్నదే తేలాల్సి ఉందన్నారు. యువతను డ్రగ్స్, గంజాయిలతో పేడదోవ పట్టిస్తున్న ఈప్రభుత్వాన్ని ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్దమయ్యారన్నారు. డ్రగ్స్ మాఫియాలో ఏవరేవరి హస్తముందో ఎన్నికోట్లు చేతులు మారాయి అన్న విషయంపై సమగ్ర విచారణ చేయాలని టిడిపి తరుపున ప్రధాని నరేంద్రమోడీని కోరతాయని ఆయన అన్నారు. వారితో పాటు భీమేశ్వర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, న్యాయవాదులు భాస్కర్‌రెడ్డి, శ్రీనివాసులు, ఎరుకలిచెరువు శివ తదితరులు ఉన్నారు.

## మరోసారి ముఖ్యమంత్రి జగన్‌రెడ్డిని ఆశీర్వదించండి

–టిడిపి నాయకులు అభివృద్ధి జరగలేదంటూ గొంతుచించుకుంటున్నారు : ఎమ్మెల్యే శిల్పా



**నంద్యాల క్రైం, మార్చి 24, ప్రభాతవార్తః** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజలకు మేలు జరిగితే మరోసారి ముఖ్యమంత్రి పీఠానికి ప్రజలు ఆశీర్వదించాలని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నంద్యాల మున్సిపల్ టౌన్ హాలులో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్సీ ఇసాక్‌బాష, రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి,మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీదర్,ఎంపీపీ శెట్టి ప్రభాకర్, గోస్పాడు ఎంపీపీ అర్థర్ సైమన్, మార్కెట్‌యార్డు చైర్మన్ మహేశ్వర్‌రెడ్డి, ఏపీఎస్పీడిసిఎల్ డైరెక్టరు శశికళారెడ్డి, సునీత అమృతరాజ్, ప్రహ్లాదరెడ్డి, చంద్రశేఖర్, కలాంలు హాజరయ్యారు. ఈసందర ్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి 2 సంవత ్సరాలు కరోనా కష్టాలు ఎదుర్కొన్నామని కేవలం మూడు సంవత ్సరాలు రాష్టంలో సంక్షేమం, అభివృద్ధి చేపట్టిన ఏకైక నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. రెండు సంవత ్సరాల కాలం పాటు ప్రజల ప్రాణాలు కాపాడేందుకు నిరంతరం శ్రమించామని తెలిపారు. టిడిపి నాయకుడు ఐదు సార్లు మంత్రిగా పనిచేసిన ఆయన నంద్యాల అభివృద్ధిని గాలికొదిలేశారని ఆరోపించారు. పట్టణానికి ఏమిచేశారో సూటిగా ప్రశ్నించారు. మూడేళ్ళలో నంద్యాల మెడికల్ కళాశాల, ఐటిఐ కళాశాల, ప్రభుత్వాసుపత్రి, అర్బన్ హెల్త్ సెంటర్లు, అమృతనీటి పథకం, కోట్లు వెచ్చించి రోడ్లు, డ్రైనేజీ కాల్వల సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. కేవలం టిడిపి నాయకులు పనిగట్టుకొని లేనిపోని విమర్శలు చేస్తు గొంతుచించుకుంటున్నారని ఆయన ఏద్దేవా చేశారు. ఎన్‌ఎండి ఫరూక్ తనయుడు ఛాయ్ హోటల్ దగ్గర కూర్చొని కిందికి చూస్తే రోడ్లు, డ్రైనేజీ కాల్వలు కనబడవా అన్నారు. మాతండ్రి మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి తన హయాంలో ఏఐసిసి అధ్యక్షురాలు సోనియాగాంధీకి అమృతపథకం కోసం రూ.50 లక్షలు చెక్కురూపంలో అందజేయడం జరిగిందన్నారు. సమాజసేవలో అనునిత్యం మా కుటుంబం ఉందని తెలిపారు. నంద్యాల అభివృద్ధి జరిగిందంటే ఓటు వేయండన్నారు. ఈనెల 28న సిద్దం సభను పెద్దఎత్తున హాజరయి విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పున్నాశేషయ్య, సుబ్రమణ ్యం, జాకీర్, టౌన్ జేఏసీ కన్వీనర్లు సలాముల్లా, సాయిరాంరెడ్డి, కుమ్మరి రాముడు, అమీర్, బసవేశ్వర్‌రెడ్డి, జనార్థన్‌రెడ్డి, రాకేష్‌రెడ్డి, శంకర్‌నాయక్, కారు రవికుమార్, వైసీపీ కౌన్సిలర్లు, గోస్పాడు మండల కన్వీనర్లు,మార్కెట్‌యార్డు డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. సమావేశానికి 500 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా

**పత్తికొండ,మార్చి 24,ప్రభాతవార్త :** అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు ఎస్ఐ గోపాల్ తెలిపారు. పట్టణంలోని కొండగేరి చెరువు కట్ట వద్ద పత్తికొండ ముస్లిం వీధికి చెందిన దస్తగిరి వద్ద నుండి 5లీటర్ల నాటుసారా పట్టుకున్నారు. సదరు దస్తగిరిని విచారించగా సదరు నాటుసారాయిని బుగ్గ తాండ గ్రామానికి చెందిన నారాయణ నాయక్ నుండి కొన్నట్లు తెలుపగా నారాయణనాయక్‌ను పట్టుకోవడానికి ప్రయత్నం చేయగా పారిపోయినట్లు తెలిపారు. ఈ మేరకు ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## పెద్దతుంబళం,కుప్పగల్‌లో పోలీస్ కవాతు

**ఆదోని రూరల్,మార్చి 24,ప్రభాతవార్త :** జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశాల మేరకు డిఎస్పీ శివనారాయణ స్వామి పర్యవేక్షణలో మండల పరిధిలోని పెద్దతుంబళం,కుప్పగల్ గ్రామాల్లో పోలీస్ కవాతు నిర్వహించినట్లు రూరల్ సిఐ నిరంజన్‌రెడ్డి తెలిపారు. ఎన్నికల సందర్భంగా జిల్లా అధికారుల ఆదేశాల మేరకు పోలీస్ కవాతు నిర్వహించినట్లు సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దతుంబళం,ఇస్వి,ఆదోని రూరల్ ఎస్ఐలు చిన్న పీరయ్య,శ్రీనివాసులు,ఎర్రిస్వామి,పోలీస్ సిబ్బంది తెలిపారు.

## వైసీపీ పాలనలో డ్రగ్స్ మాఫియాలో ఏపీ నంబర్

- మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి

**బనగానపల్లెరూరల్,మార్చి24,ప్రభాతవార్త:** గడిచిన ఐదేళ్ల వైకాపా పాలనలో దేశంలోనే డ్రగ్స్ మాఫియాలో మన ఆంధ్రప్రదేశ్ రాష్టం నంబర్‌వన్‌గా నిలిచిందని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి ఆరోపించారు.అదే విధంగా యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడంలో ఈ వైకాపా ప్రభుత్వం పూర్తిగా విఫలమవ్వడమే కాకుండా యువతను డ్రగ్స్‌కు బానిసలుగా మార్చింది ఈ వైకాపా ప్రభుత్వమని ఆయన మండిపడ్డారు.ఆదివారం బనగానపల్లె మండలంలోని పలుకూరు గ్రామంలో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ముందుగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి పలుకూరు గ్రామానికి చేరుకోగానే స్థానిక తేదేపా నాయకుడు,మాజీ ఎంపిపి అంబాల రామకృష్ణారెడ్డితోపాటు తదితర తేదేపా,జనసేన నాయకులు,కార్యకర్తలు ఆయనకు పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి తేదేపా,జనసేన నాయకులతో కలిసి గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ తేదేపా ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాల పై ప్రజలకు అవగాహన కల్పించారు.అలాగే సూపర్‌సిక్స్ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి రూ.1.22లక్షలు లబ్ధి చేకూరడంతోపాటు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలిండర్లను పూర్తి ఉచితంగా అందించేలా తేదేపా నిర్ణయించిందని వారికి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ నాడు తేదేపా ప్రభుత్వ హయాంలో పెట్టుబడుల ఆకర్షణలో నంబర్‌వన్ స్థానంలో ఉన్న ఏపీని జగన్‌రెడ్డి గంజాయి,డ్రగ్స్ రవాణాలో నంబర్‌వన్ స్థానానికి చేర్చారని ఆయన ఆరోపించారు.విశాఖను స్టేట్ క్యాపిటల్‌గా మారుస్తానని చెప్పిన జగన్‌రెడ్డి నేడు డ్రగ్స్ క్యాపిటల్‌గా మార్చారని ఆయన విమర్శించారు.అలాగే విశాఖలో దొరికిన డ్రగ్స్‌కు సంబంధించిన వీరభద్రరావు సోదరుడు కూనం పూర్ణచంద్రరావు ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం వైసీపీ సీనియర్ నేత,ఇతనికి విజయసాయిరెడ్డితో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని,ఈ కంటైనర్‌లో మార్ఫిన్, కొకైన్,హెరాయిన్,యాంపటేమిన్,మెస్కిలన్ వంటి భయంకర మత్తు పదార్థాలు ఉన్నాయని సీబీఐ తన నివేదికలో పేర్కొందన్నారు.ఈ కార్యక్రమంలో తేదేపా,జనసేన నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు,మహిళలు,బీసీ కుటుంబ అభిమానులు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

**హొళగుంద,మార్చి 24,ప్రభాతవార్త :** ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఎస్ఐ పెద్దయ్య నాయుడు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పెద్దహ్యాట గ్రామాన్ని సందర్శించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవ్వరు గొడవలు పడకుండ ప్రశాంత వాతావరణంలో నిర్బయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.

## టీడీపీతోనే బీసీ,ఎస్సీ,ఎస్టీల అభివృద్ధి సాధ్యం -పంచలింగాల నాగరాజు



**గోనెగండ్ల మార్చి 24 ప్రభాతవార్త :** టీడీపీ పార్టీ తోనే బీసీ,ఎస్సీ,ఎస్టీల అభివృద్ధి సాధ్యమవుతుందని కర్నూలు టీడీపీ పార్లమెంట్ అభ్యర్థి పంచలింగాల నాగరాజు అన్నారు.ఆదివారం మండల కేంద్రమైన గోనెగండ్లలో ఆయన మాట్లాడుతూ కర్నూలు పార్లమెంట్ స్థానం టీడీపీ ఈ ఎన్నికలలో బీసీలకు సీటును కేటాయించిందని బీసీ ఐక్యంగా తమ ఓటును వినియోగించుకొని బీసీ అభ్యర్థి అయిన తనను,ఎమ్మెల్యే అభ్యర్థి బీవీ జయనాగేశ్వరరెడ్డి ని గెలిపించాలని కోరారు.వచ్చే సార్వత్రిక ఎన్నకలు కురుక్షేత్ర యుద్ధాన్ని తలపిస్తాయని అందులో ధర్మం టీడీపీ పక్షం ఉంటుందని టీడీపీ దే జయం అని నాగరాజు అన్నారు. ఎన్నికల సమయంలో మాత్రం సీఎం జగన్‌కు బీసీలు,ఎస్సీలు,ఎస్టీలు బాగా గుర్తుకు వస్తారని ఎన్నికలు అయిపోయిన తరువాత వారిని పలకరించే పాపాన కూడా పోరని ఆయన మండిపడ్డారు.టీడీపీ పాలనలోనే బీసీ,ఎస్సీ,ఎసీ ్టలు రాజకీయంగా,సామాజికంగా,ఆర్థికంగా అభివృద్ధి చెందారని అన్నారు.రాష్టంలో పాలన ఉన్నదా లేదా అనే విధంగా తయారైందని అభివృద్ధి మచ్చుకైన కనిపించడం లేదన్నారు.గ్రామాల్లో గ్రామాల్లో రాత్రి అంధకారం రాజ్యమేలుతుందని ఆయన అన్నారు.కరెంట్ బిల్లు మాత్రం వేల రుపాలయాలు వస్తున్నాయని దీంతో ప్రజలు బిల్లులు కట్టలేక అప్పుల పాలు కావాల్సి వస్తుందని ఆవేధన వ్యక్తం చేశారు.వైసీపీ ప్రభుత్వం రైతులకు ఇంతవరకు ఏ లాంటి మేలు చేయలేదని వైసీపీ ప్రభుత్వం రైతు వ్యతిరేఖ ప్రభుత్వంగా మారిందన్నారు.ఇక వైసీపీ ని సాగనప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ సార్వత్రిక ఎన్నికలలో టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళాలకు ఏడాదికి మూడు సిలిండర్‌లు ఉచితంగా ఇస్తామన్నారు.మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం,18 ఏళ్లు దాటిన మహిళలకు నెలకు రూ.1500,నిరుద్యోగులకు నెలకు రూ.3000,ప్రతి గ్రామానికి తాగునీరు,రోడ్లు సమస్య లేకుండా చూస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ మైనార్టీ సెల్ నాయకులు బేతాళ బడేసాబ్,జిల్లా తెలుగు యువత మాజీ ఉపాధ్యక్షుడు రామకృష్ణ,గాజులదిన్నె శ్రీనివాసులనాయుడు,డాక్టర్ మిన్నల్లా,టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏ నాయకుడు సమస్యను పరిష్కరించలేదు..!



**కర్నూలు రూరల్,మార్చి 24, ప్రభాతవార్త ః**
కోడుమూరు నియోజకవర్గం గూడూరు మండలంలోని మల్లాపురం గ్రామ ప్రజలు ఈరోజు కోడుమూరు నియోజకవర్గ కన్వీనర్ మీసాల ప్రేమ్ కుమార్ వద్దకు వచ్చి వాళ్ళ ప్రాంతంలో గల "మునగాల ఎత్తిపోతల పథకం" పైప్ లైన్ ఖానాపురం రోడ్డు దగ్గర మరమ్మత్తులు గురై ఒకటిన్నర సంవత్సరం అయినప్పటికీ ఇంతవరకు ఏ నాయకుడు సమస్యను పరిష్కరించలేదని, అధికార పక్ష ఎమ్మెల్యే ఇసుమంతైన పట్టించుకోలేదని దీనివల్ల ఆ ప్రాంతంలో దాదాపు 7 గ్రామాలు మునగాల, మల్లాపురం,ఖానాపురం,గుడిపాడు, రేమట,గూడూరు పరిధిలోని దాదాపు 4 వేల ఎకరాలకు నీరు అందడం లేదని రైతులు పంటలు లేక,పనులు లేక వలస కూలీలుగా ఇతర పట్టణాలకు వెళ్లిపోతున్నారని కేవలం ఆరు,ఏడు లక్షలు ఖర్చు అయ్యే మరమత్తులను విస్మరించి వందల వేలమంది రైతుల ఉసురు పోసుకుంటున్న ఈ ప్రభుత్వాన్ని గద్దె దించాలంటే గతంలో మీరు నియోజకవర్గ సమస్యలపై అనేక పోరాటాలు, నిరాహార దీక్షలు చేసి సమస్యలకు పరిష్కారం సాధించారని అలాగే మా సమస్యను తప్పక పరిష్కరిస్తారని ఇటీవలే చనుగొండ్ల రోడ్డు విషయంలో మీ పోరాటం ఫలించిన తీరు మాకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు చెప్పడంతో మా సమస్యను మీరు తప్పక పరిష్కరిస్తారని మీకు విన్నవించుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కన్వీనర్ సద్దల మధుకిశోర్ పాల్గొన్నారు

## మత్తు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలంటే పిల్లలను క్రీడలలో ప్రోత్సహించాలి.



: విద్యార్థులు క్రీడల్లో పాల్గొంటే శారీరక మానసిక ఆరోగ్య మెరుగుపడి చదువులోనూ రాణిస్తారు.
: సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ.

**కర్నూలు రూరల్,మార్చి 24, ప్రభాతవార్త ః**
తమ పిల్లలు గంజాయి లాంటి మత్తు ,మాదకద్రవ్యాలకు బానిసలుగా మారకుండా ఉండాలంటే తల్లిదండ్రులు వారిని క్రీడల్లో ప్రోత్సహించాలని సీనియర్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ అన్నారు. కర్నూల్ నగరంలోని నంద్యాల చెక్పోస్ట్ వద్ద ఉన్న శిరిడి సాయి నగర్ లో ఉన్న మున్సిపల్ స్టేడియంలో మార్షల్ ఆర్ట్స్ శిక్షకుడు రాఘవేంద్ర ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కరాటే బెల్ట్ గ్రేడింగ్ పోటీలను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు .ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బెల్టులను ప్రధానం చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో సీనియర్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర శర్మ మాట్లాడుతూ గంజాయి లాంటి మత్తు మాదకద్రవ్యాల వినియోగం సర్వసాధారణంగా మారిన ఈ రోజుల్లో పిల్లలు వాటికి బానిసలుగా మారకుండా ఉండాలంటే తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడల్లో ప్రోత్సహించాలని చెప్పారు. ముఖ్యంగా కరాటే లాంటి మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ పొందడం వల్ల దేహదారుడ్యాం , క్రమశిక్షణ, అంకిత భావం పెంపొందుతుందని చెప్పారు. క్రీడల్లో పాల్గొన్న శారీరక మానసిక ఆరోగ్యం మెరుగుపడి చదువులోనూ రాణిస్తారని చెప్పారు. దేశానికి నిజమైన సంపద భావిభారత పౌరులైన చిన్నారులేరని వారు క్రమశిక్షణ గల పౌరులుగా ఎదగాలంటే క్రీడలను మించిన సాధనం మరొకటి లేదని చెప్పారు. కరాటే లాంటి మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ పొందడం వల్ల చిన్నారుల్లో యోగా, ధ్యానం, ప్రాణాయామం వంటి ఆరోగ్యానికి ఉపయోగపడే అంశాలు ఎన్నో ఉన్నాయని ఆయన తెలిపారు. కరాటే సాధన చేసే చిన్నారులు సుదీర్ఘమైన శ్వాస తీసుకోవడం ద్వారా మానసిక ఆరోగ్యం మరింత మెరుగుపడుతుందని చెప్పారు. ముఖ్యంగా ఈ వేసవి నేపథ్యంలో ఎండలు ఎక్కువగా ఉన్న తరుణంలో ఎక్కువగా నీటిని తాగాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. లేదంటే డీహైడ్రేషన్ వల్ల వడదెబ్బకు గురి అయ్యే ప్రమాదం తోపాటు మూత్రపిండాలు దెబ్బతినే అవకాశం ఉందని చెప్పారు. ఎండాకాలంలో ఎక్కువగా స్వచ్ఛమైన మంచినీటిని తీసుకోవాల్సిన అవసరం ఉందని, కలుషితమైన నీటిని తాగడం వల్ల కలరా, మలేరియా, టైఫాయిడ్, పసిరికలు , జీర్ణకోశ సంబంధ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని ఆయన వివరించారుమ కర్నూలు నగరంలో క్రీడలను ప్రోత్సహించేందుకు తన వంతు సహకారం నిరంతరం ఉంటుందని సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ తెలిపారు.

## అత్యధిక మెజార్టీతో ఎంపి స్థానాన్ని గెలుచుకోవాలి

- ఎండి హళ్లి సర్పంచ్ సుధాకర్

**హొళగుంద,మార్చి 24,ప్రభాతవార్త :** కర్నూలు పార్లమెంట్ అభ్యర్థి పంచలింగాల నాగరాజును అత్యధిక మెజార్టీతో గెలుచుకోవాలని ఎండి హళ్లి సర్పంచ్ సుధాకర్ అన్నారు. ఆదివారం పత్తికొండలో ప్రముఖ పారిశ్రామికవేత్త బత్తిన లక్ష్మినారాయణ ఇంటి నందు ఎంపి అభ్యర్థి పంచలింగాల నాగరాజు ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎండి హళ్లి సర్పంచ్ సుధాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌సి,ఎస్‌టి,బిసి,మైనార్టీ,ఓసి ఇలా అందరిని కలుపుకుని తెదేపాకు ఓట్లు పడేలా కృషి చేయాలన్నారు. అన్ని కులాలను కలుపుకుని అత్యధిక మెజార్టీతో కర్నూలు ఎంపి స్థానాన్ని గెలిపించుకుని నారా చంద్రబాబునాయుడుకు గిఫ్ట్‌గా ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ జయరాం,మండల బిజెపి కన్వినర్ బసవరాజు,దేవేంద్రప్ప,రామ్మోహన్, రాజు,రంగన్న,మల్లి తదితరులు పాల్గొన్నారు.

# గార్గేయపురంలో ఘనంగా మట్టల పండుగ

**కర్నూలు రూరల్, మార్చి 24, ప్రభాతవార్త :**
కర్నూలు మండలం గార్గేయపురంలో ఆదివారం క్రైస్తవ మతస్తులు ఘనంగా మట్టల పండుగను జరుపుకున్నారు. స్థానిక ఎబిఎం సంఘం చర్చిలో తెల్లవారు జామున నుంచే పాస్టర్ రెవరెండ్ భూషణం ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు జరిపి గ్రామంలోని క్రైస్తవ సోదర, సోదరీమణులు అందరూ కలిసి గ్రామంలోని ప్రధాన వీధుల వెంబడి జయహో ఏసు, స్వాగతం ఏసుప్రభువుకు యువరాజు, ఏసు ప్రభువుకు జేజేలు అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎబిఎం చర్చి సంఘం పెద్దలు మాట్లాడుతూ మట్టల పండుగ అనేది ఎంతో ఘనమైనదన్నారు. క్రీస్తుకు పూర్వం మొట్ట మొదటగా ఏసు ప్రభువు జెరూసలేము నగరంలో అడుగుపెట్టిన రోజున అక్కడ ప్రజలు జయహో ఏసుప్రభు, ఏసుప్రభుకు స్వాగతం సుస్వాగతం అంటూ నినాదాలు చేశారని, ఆరోజును స్మరించుకుంటూ ప్రతి ఏడాది మార్చిలో ఈ మట్టల సండుగను నిర్వమించు కోవవడం అనవాయితీ అని సంఘ పెద్దలు ఈ సందర్భంగాతెలిపారు. అదే విధంగా సంఘ



పెద్దలు మాట్లాడుతూ ఏసు ప్రభువు పాపులను రక్షించుటకు తన నెత్తురు చిందించి ఈ భూమిపై అవతరించారన్నారు. ప్రస్తుత సమాజంలో సాటి మనిషికి సహాయపడుతూ, ఎవరికీ చెడు చేయకుండా, తల్లిదండ్రులను గౌరవంగా చూసుకుంటూ ఏసుప్రభు చూపిన దారిలో ప్రతి మనుషుడు ప్రయాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎబిఎం చర్చి సంఘ అధ్యక్షుడు డాక్టర్ రెడ్డి పోగు జయరాజ్, గార్గేయపురం, గ్రామ పెద్ద ఆర్. ఏసుప్పు, సంఘం వైస్ ప్రెసిడెంట్ జార్జ్, కార్యదర్శి మోజస్, కోశాధికారి రెడ్డి పోగు సురేష్, స్త్రీల ప్రెసిడెంట్ వర్ణశ్రీ, సైమన్, సంఘ కమిటి పెద్దలు, యూత్ కమిటీ సభ్యులు క్రైస్తవ విశ్వాసులు పాల్గొన్నారు.

# ఉపవాస ప్రార్థనతోనే దేవునికి దగ్గరవుతాము

**- ఘనంగా మ్రానికొమ్మల ఆదివారపు వేడుకలు**
**- రెవరెండ్ ఫాదర్ కోల విజయరాజు**

**ఆదోనిలీగల్, మార్చి24, ప్రభాతవార్త;**



ఆధ్యాత్మిక శక్తి బలపడాలంటే ఉపవాస ప్రార్థనలు కీలకమైనవని, వాటితోనే క్రీస్తుకు దగ్గరవుతామని ఆదోని మండిగిరి బాలయేసు దేవాలయ విచారణ గురువు డీన్ రెవరెండ్ ఫాదర్ కోల విజయరాజు అన్నారు. ఆదివారం తపస్సు కాలంలో భాగంగా మట్టల ఆదివారపు వేడుకలు (మ్రాని కొమ్మలు) ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు క్రీస్తు ప్రభు మానవాళి పాపవిముక్తి రక్షణ కోసం మానవుడిగా జన్మించి చేయని నేరానికి బలయ్యాడన్నారు. సెయింట్ జోసఫ్ పాఠశాల మైదానం నుంచి క్రైస్తవులు మట్టలు చేతపట్టుకొని క్రీస్తురాజుకు జయము అంటూ ర్యాలీగా చర్చి ప్రాంగణం చేరుకున్నారు. దావీదు కుమారునికి జయము అంటూ నినాదాలు చేశారు. అధిక సంఖ్యలో క్రైస్తవులు, కన్యస్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మట్టల ఆదివారం వేడుకలు

**మంత్రాలయం, మార్చి 24, ప్రభాతవార్త:**



మంత్రాలయం మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో మట్టల ఆదివారం వేడుకలు క్రైస్తవ సోదరులు ఘనంగా జరుపుకు న్నారు. ముఖ్యంగా మాధవరం, రాంపు రం, కాచాపురం, 52- బసాపురం, రచ్చుమర్రి, మాలపల్లి, పరమాన్‌దొడ్డి, సింగరాజనహళ్ళి, వగరూరు, వి. తిమ్మాపురం, బూదూరు, సూగూరు, చిలకలడోణ, కల్లుదేవకుంట, చెట్నహళ్ళి, మ ంత్రాలయిం గ్రామాల్లో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. డిసి వేదనాయకం, సంఘకాపరులుపురుషోత్తం, రాజన్న, యేసన్న, లివింగ్ మినిస్ట్రీస్ సంఘం ఫౌండర్ సామేలు అయ్యగారి ఆధ్వర్యంలో ఈ వేడుకలు భక్తిశ్రద్దలతో నిర్వహించారు. ఆయా గ్రామాల్లో క్రైస్తవ సోదరులు మట్టలు చేతపట్టుకొని వీధలుగుండా తిరుగుతూ యేసుక్రీస్తు వారికి జయము జయము అంటూ కీర్తనలు పాడుతూ, స్తుతించుచూ ఒకరి కొకరు శుభాకాంక్షలు తెలియజేశారు. మట్టల ఆదివారం ప్రాముఖ్యతను సంఘకాపరులు తమ వర్తమానంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘపెద్దలు జగన్నాథ్, మేకలపౌలు, గిడ్డయ్య సురేష్, ఇసా ్ర కు, అశోక్, హానోకు అధిక సంఖ్యలో క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

# గొర్రెల యజమాని నరసింహులకు అండగా ఉంటా

**- ఎమ్మెల్యే శిల్పా**

**నంద్యాల క్రైం, మార్చి 24, ప్రభాతవార్త:**



నంద్యాల మండలం పెద్ద కొట్టాల గ్రామంలో నరసింహా అనే గొర్రెల యజమాని గొర్రెలు 15 అనుమానస్పదన స్థితిలో మృతిచెందాయి. నష్టపోయిన విషయాన్ని స్థానిక వైసీపీ నాయకుడు శివనాగిరెడ్డి ద్వారా విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగింది. ఆదివారం బాధిత నరసింహులును ఎమ్మెల్యే ఓదార్చి అన్నివిధాల ఆదుకుంటామని హామి ఇచ్చారు.

# ఏడు నియోజకవర్గాలను సస్యశ్యామలం చేస్తా

**- టిడిపి ఎంపి అభ్యర్థి పంచలింగాల నాగరాజు**



**పత్తికొండ, మార్చి 24, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లాలోని ఏడు నియోజకవర్గాలను సస్యశ్యామలం చేస్తానని కర్నూలు టిడిపి ఎంపి అభ్యర్థి పంచలింగాల నాగరాజు అన్నారు. ఆదివారం స్థానిక తెదేపా కార్యాలయం నందు కర్నూలు టిడిపి ఎంపి అభ్యర్థి పంచలింగాల నాగరాజు నాయకులు, కార్యకర్తల సమన్వయ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపి అభ్యర్థి పంచలింగాల నాగరాజు మాట్లాడుతూ కర్నూలు జిల్లా అభివృద్ధికి ఆమడ దూరంగా ఉందని తెదేపా హయాంలో తప్ప వైకాపా అధికారంలో వచ్చిన తర్వాత కర్నూలును పూర్తిగా మరిచిందని ఇక వైసిపి నిర్వాకం వల్ల జిల్లా పూర్తిగా వెనుకబడిందని కనీసం ఎంపి ఓటు అడగడానికి కూడా అర్హత లేదన్నారు. జిల్లాలో పూర్తవ్వాల్సి న ప్రాజెక్టులను పూర్తిగా పక్కన పెట్టిన వైసిపి ప్రభుత్వం ఇప్పుడు ఎన్నికలు రాగానే ముసలికన్నీళ్లు కారుస్తూ నాలుగు కల్లిబొల్లి మాటలు చెప్పి ఓట్లు అడగడానికి ప్రజల ముందుకు రావడానికి సిగ్గులేకుండ సిద్ధపడుతున్నారన్నారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెదేపా ఎంపి టికెట్టు బిసిలకు కేటాయించడం ఎంతో శుభపరిణామమని ఎంపిగా నన్ను అభ్యర్థిగా ప్రకటించిన చంద్రబాబునాయుడుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానన్నారు. పత్తికొండ నియోజకవర్గం తెలుగుదేశానికి కంచుకోట అని నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతున్న కెఈ కుటుంబాన్ని నియోజకవర్గ ప్రజలు ఆదరిస్తారన్నారు. తెదేపా అధికారంలోకి రాగానే ఎంపి అభ్యర్థిగా నావంతుగా కేంద్రంతో మాట్లాడి జిల్లాకు నిధులను తీసుకొచ్చి జిల్లాను ఉత్తమస్థాయిలో నిలబెడతానన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బత్తిన వెంకటరాముడు, రామానాయుడు, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ హోటల్ శీను, ఆలూరు, ఆదోని మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్లు జయరాముడు, మల్లేష్, శ్రీకాంత్, రమేష్, అశోక్, మద్దిలేటి, మాజీ సర్పంచ్ తిప్పన్న, చెల్లా రవి, కడవల సుధాకర్, మీరా హుస్సే న్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యం..చెత్త కుప్పల్లో ఓటరు ఐడి కార్డులు..!

**- అధికారులే పారవేశారంటూ గ్రామస్తులు అనుమానం**

**తుగ్గలి, మార్చి 24, ప్రభాతవార్త**

మండల పరిధిలోని బొందిమడుగుల గ్రామంలో ఆ గ్రామానికి చెందిన ఓటర్ల ఐడి కార్డులు అదే గ్రామానికి అనుకుని ఉన్న పెద్ద వంక సమీపాన చెత్త కుప్పలో దర్శనమిచ్చాయి. అటువైపు వెళ్లిన గ్రామస్తులు ఓటరు ఐడి కార్డులను చూసి నివ్వెరపోయి గ్రామంలోని ఓటర్లకు ఇవ్వాల్సి న ఓటరు ఐడి కార్డులు చెత్త కుప్పల పాలు కావడంతో అధికారులే ఓటరు ఐడి కార్డులను ఓటర్లకు ఇవ్వకుండ చెత్తకుప్పల్లో పారవేశారని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఓటరు కార్డుల విషయమై ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేసి నిర్లక్ష్యంగా ఓటరు ఐడి కార్డులు ఓటర్లకు ఇవ్వకుండ చెత్తకుప్పల్లో పారవేసిన సంబంధిత అధికారులపై విచారణ జరిపి అందుకు భాద్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.



# పట్టణంలో కేంద్ర బలగాల కవాత్



**ఆదోనిటౌన్, మార్చి24, ప్రభాతవార్త;** జిల్లా ఎస్పీ క్రిష్ణకాంత్ ఆదేశాల మేరకు ఆదివారం ఆదోని డీయస్పీ శివనారాయణస్వామి ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. రానున్న జనరల్ ఎన్నికల్లో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆదోని పట్టణంలోని చిన్నమార్కెట్, షరాఫ్‌బజార్, హవన్నపేట, కార్వన్‌పేట మీదుగా తిక్కస్మాఇ దర్గా వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేలా పోలీసుశాఖ కృషి చేస్తుందని డీయస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్, టూటౌన్, త్రీటౌన్ సీఐలు తేజమూర్తి, గోపీచంద్, త్రీటౌన్ ఎస్ఐ నాగేంద్ర, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# క్రికెట్ బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు

**వెలుగోడు, మార్చి 24, ప్రభాతవార్త:**



మండలంలో ఎవరైన ఇటీవలే ప్రారంభమైన ఐపియల్ మ్యాచ్‌లో క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై భూపాలుడు హెచ్చరించారు. ఆదివారం విలేకర్లతో మాట్లాడుతు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటివారినైన వదిలే ప్రసక్తే లేదని, ఎన్నికల నోటిఫికేషన్ అమలులో ఉన్నందున ఎన్నికల నియమావళిని అతిక్రమిస్తే కేసులు నమోదు అవుతాయని మండలంలో ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు ప్రజలు సహకరించాలని ఆయన సూచించారు.

# ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సంధర్భంగా ర్యాలీ



**వెలుగోడు, మార్చి 24, ప్రభాతవార్త:** క్షయ వ్యాధిపట్ల అప్రమత్తంగా ఉండాలని రెండు వారాలపాటు దగ్గు, జ్వరం, దగ్గినపుడు గళ్ళ పడడం అలాగే రక్తం పడడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని డా. నజీముఅహ్మద్, డా. సుధాప్రణతి తెలిపారు. ఆదివారం ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సంధర్భంగా పట్టణంలో టీబి సూపర్‌వైజర్ రాజు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ససందర్భంగా టీబి లక్షణాలు వివరిస్తూ ఆరోగ్యంలో చేయించుకోవాల్సిన పరీక్షలు వివరిస్తూ టీబి వ్యాధికి సంభంధించిన మందులు అన్ని ఆరోగ్య కేంద్రాలలో చితంగా లభిస్తాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మధుసూధన్, ఫణీంద్ర, భావన, బాలచంద్రుడు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# తెదేపా ఎంపి అభ్యర్థి పంచలింగాల నాగరాజు గెలుపు తథ్యం..

**- ఆలూరు మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ కురువ జయరాం**



**ఆలూరు, మార్చి 24, ప్రభాతవార్త :** కర్నూలు తెదేపా ఎంపి అభ్యర్థి పంచలింగాల నాగరాజు గెలుపు తథ్యమని ఆలూరు మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ కురువ జయరాం, శ్రీనివాసులు అన్నారు. ఆదివారం కర్నూలు తెదేపా పార్లమెంట్ అభ్యర్థి పంచలింగాల నాగరాజును కురువ సంఘం నాయకులు కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెదేపా అధినేత చంద్రబాబు కర్నూలు జిల్లాలో ఉన్న కురువ సామాజిక వర్గాన్ని గుర్తించి కర్నూలు ఎంపి అభ్యర్థిగా పంచలింగాల నాగరాజుకు అవకాశం కల్పించినందుకు జిల్లాలోని కురువ సంఘం నాయకులందరు కలిసి ఆయనను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో విరుపాపురం మాజీ సర్పంచ్ మల్లికార్జున, ఎండి హళ్లి సర్పంచ్ సుధాకర్, కురువ సంఘం నాయకులు రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ప్రవేశాలకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి

**- ఆలూరు మోడల్ కళాశాల ప్రిన్సిపల్ రాఘవరావు**

**ఆలూరు, మార్చి 24, ప్రభాతవార్త :** ఏపి మోడల్ కళాశాలలో 2024-25విద్యా సంవత్సరానికి ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశానికి అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆలూరు మోడల్ కళాశాల ప్రిన్సిపల్ రాఘవరావు తెలిపారు. ఆదివారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఈ నెల 28వ తేదీ నుండి మే 22వ తేదీలోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇంగ్లీష్ మీడియంలో ఎంపిసి, బైపిసి, ఎంఈసి, సిఈసి గ్రూపులు ఉన్నాయన్నారు. ఓసి, బిసి, ఈడబ్ల్యుఎస్ విద్యార్థులు రూ. 200లు, ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులు రూ. 150లు చెల్లించాలన్నారు. పదవ తరగతి మార్కుల మెరిట్ ఆధారంగా రూల్ ఆఫ్ రిజర్వేషన్ మేరకు ఎంపిక జరుగుతుందని తెలిపారు.

# నేడు అయ్యప్ప స్వామిదేవాలయం అబిషేక పూజలు

**కోవెలకుంట్ల, మార్చి 24, ప్రభాతవార్త :** అయ్యప్ప స్వామి జన్మదినమును పురస్కరించుకుని స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో అబిషేక పూజలు నిర్వహిస్తున్నట్లు గురుస్వామి మురళీకృష్ణ చెప్పారు. దేవాయలం ఉదయంయ 8గంటలకు స్వామివారి అష్టాబిషేకము ఉంటుందని 10గంటలకు గ్రామంలోస్వామివారి పల్లకీ సేవ ఉంటుందని అనంతరము 12.30నిమిషాలకు అన్నదాన కార్యక్రమంల నిర్వహించడము జరుగుతుందని చెప్పారు. కావున భక్తాదులు మాలాదరణ స్వాములందరు పాల్గొని స్వామి వారి అబిషేకమును తిలకించాలని కోరారు.

# హనుమప్ప కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సహాయం

**పెద్దకడుబూరు, మార్చి 24, ప్రభాతవార్త :**



పెద్దకడుబూరు మండల పరిధిలో చిన్న తుంబళం గ్రామానికి చెందిన హమాలీ మేస్త్రి బోయ హనుమప్ప గుండెపోటుతో మరణించడంతో ఆయన కుటుంబ సభ్యులకు ఆదివారం స్థానిక తెదేపా నాయకులు వీరేష్‌గౌడ్, నరసింహులు, శివ, మహదేవ, చంద్ర తదితరులు మట్టి ఖర్చులకు గాను రూ. 10వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హమాలీ మేస్త్రి అకస్మాత్తుగా గుండెపోటుతో మృతిచెందడం భాదాకరమని వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నారాయణ, నరసప్ప, కురువ నాగప్ప, నాగరాజు, వలి, భాష తదితరులు పాల్గొన్నారు.

# కూటమి అభ్యర్థుల గెలుపుకు కృషి చేద్దాం



**నందికొట్కూరు, మార్చి 24, ప్రభాతవార్త:**
టిడిపి, జనసేన, బిజేపి కూటమి యం.పి. ఎమ్మెల్యే అభ్యర్థుల గెలుపుకు కృషిచేద్దామని బిజేపి నాయకులు పిలుపు నిచ్చారు. ఆదివారం స్తానిక సత్యనారాయణ కళ్యాణ మండపంలో బిజేపి నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ముఖ్య అతిథులుగా హాజరయిన రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జి. ఎసస్. నాగరాజు, జిల్లా కార్యదర్శి గంగాధర్, జాతీయ కౌన్సిల్ సభ్యులు మల్లెల కృష్ణారెడ్డి, చల్లా దామోదర్‌రెడ్డి మాట్లాడుతు పొత్తుల బాగంగా నంద్యాల యం. పి. అభ్యర్థి బైరెడ్డి శబరి, ఎమ్మెల్యే అభ్యర్థి గిత్తా జయసూర్య విజయానికి పార్టీ ఆదేశాలమేరకు మనం పని చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నగరంలో రాంచరణ్ జన్మదిన వేడుకలు

**కర్నూలు విద్య, మార్చి 24, ప్రభాతవార్త:**



సినీ నటుడు మెగా పవర్ స్టార్ రామ్‌చరణ్ జన్మదినం పురష్కరించుకొని వారోత ్సవాల్లో భాగంగా ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ నందు మెగా రక్తదాన శిబిరాన్ని అఖీల భారత చిరంజీవి యువత, ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్షుడు చింతా సురేష్‌బాబు నిర్వహించారు. వారు మాట్లాడుతూ పద్మవిభూషన్ మెగాస్టార్ చిరంజీవి చూపిన సేవా బాటలో మెగా అభిమానులు ముందుకు సాగుతున్నారని చిరంజీవి అనాడు ఇచ్చిన పిలుపుమేరకు ఈరోజు వరుకు కూడ ఎంతో మంది అభిమానులు పెద్ద సంఖ్యలో రక్తదానం చేయడం జరిగిందని ఇలానే మరెన్నో సేవా కార్యక్రమాలు మెగా అభిమానుల అధ్వర్యంలో చేపడతామన్నారు. ఆదివారం భారీ ఎత్తున మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ అభిమానులు పాల్గొని రక్తదానం చేశారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మంజునాథ్, సుధాకర్, బజారి, షబ్బీర్, సతీష్, గోవింద్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మణ సమస్యలను టిడిపి మేనిఫెస్టోలో చేరుస్తాం

**కర్నూలు విద్య, మార్చి 24, ప్రభాతవార్త:**



రాష్ట్ర బ్రహ్మణ సమస్యలపై ఆదివారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చం ద్రబాబును తాడేపల్లిలోని వారి స్వగృహంలో కలిసి చర్చించడం జరిగిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బ్రహ్మణ నాయకులు ఎన్ వెంకటరామరాజు తెలిపారు. బ్రహ్మణ సమస్యలను తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో చేరుస్తామని హామి ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చాక బ్రహ్మణ కార్పొరేషన్ పథకాలు పునరుద్దరణ, నామినెటెడ్ పోస్టుల్లో ప్రాధాన్యత కల్పిస్తానని బాబు హామి ఇచ్చారని వెంకటరామరాజు తెలిపారు. రాష్ట్ర నాయకులు శ్రీ యామిజాల నరసింహామూర్తి, దుర్గాప్రసాద్, శ్రీశర్మ, యానమాంద్ర సురేష్‌లు పాల్గొన్నారు.

# ఘనంగా హోలీ వేడుకలు

**చాగలమర్రి, మార్చి24, ప్రభాతవార్త:**



మండలంలోని పలు గ్రామాల్లో హోలీ పండుగ వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకు న్నారు. ముత్యాలపాడు తండాలో ఉదయం నుంచే తమ తమ కాలనీల్లో చిన్న పెద్ద భేదం లేకుండా చిన్నారులు ,పెద్దలు, మహిళలు, యువతీ యువకులు ఒకరి పై ఒకరు రంగులు జల్లుకుని హోలీ పండుగ సంబరాలు జరుపుకున్నారు. ఉదయం నుంచే చిన్న చిన్న కర్రలతో జాగిరి పాటలు పాడుతూ ఆటలు ఆడారు. ఈ సందడితో పలు కాలనీలు రంగుల మాయమై ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# ఘనంగా మట్టల ఆదివారం వేడుకలు

**ఆలూరు, మార్చి 24, ప్రభాతవార్త :**



ఆలూరు మండల పరిధిలోని ఆలూరు సిఎస్ఐ, మొలగవల్లి కొట్టాల చర్చిలలో మట్టల ఆదివారం సందర్భంగా క్రైస్తవులు ఈత మట్టలతో ప్రదర్శన నిర్వహించారు. యేసుక్రీస్తును క్రైస్తవులు మట్టలతో ఊరేగించారని అందుకే ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఏటా ఈ మట్టల ఆదివారం కార్యక్రమాన్ని క్రైస్తవులు ఘనంగా నిర్వహిస్తారని పాస్టర్లు రెవరెండ్ ఫుసైల్ కుమార్, సంఘం పెద్దలు దేవపుత్ర, ఆశీర్వాదం, దాసప్ప, రాజు, సురేష్, ధర్మన్నలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ కాపరి సత్యానందం, భాస్కర్, యూత్ సభ్యులు పి ప్రసాద్, ఎస్ బెన్నీ, రాజు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# బండలాగుడు పోటీలు ప్రారంభం



**చాగలమర్రి, మార్చి24, ప్రభాతవార్త:** మండలంలోని పెద్దవంగలి గ్రామంలో శ్రీశ్రీశ్రీ హజరత్ దస్తగిరిస్వామి ఉరుసు సందర్భంగా సేద్యపు ఎద్దుల రాతిదూలం పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను ఏఎస్ఐ అబ్దుల్ నబీ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా దర్గా కమిటీ సభ్యులు ముల్లా షేక్ రబ్బానీ, ముల్లా చిన్న గౌస్‌పీరా, ముల్లా గౌస్ మహబూబ్ పీరా, ముల్లా లాల్‌బాషా, ముల్లా ఇమామ్‌బాషా, ముల్లా మహబూబ్‌బాషా, ముల్లా మైనుద్దీన్, ముల్లా సాహెబ్‌పీరాలు మాట్లాడుతూ కడప, నంద్యాల జిల్లాలకు చెందిన 17 జతల వృషభాలు ఈ పోటీల్లో పాల్గొంటున్నాయన్నారు. ఈ పోటీల్లో విజేతలకు మొదటి బహుమతి రూ. 25వేలు, రెండవ బహుమతి రూ. 15వేలు, మూడవ బహుమతి 14తులాల వెండి, నాల్గవ బహుమతి రూ. 10, 016లు, ఐదవ బహుమతి రూ. 6, 016లు, ఆరవ బహుమతి రూ. 5, 016లు అందజేస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా ఉరుసు మహోత్సవం

**చాగలమర్రి, మార్చి24, ప్రభాతవార్త:** మండలంలోని పెద్దవంగలి గ్రామంలో శ్రీశ్రీశ్రీ హజరత్ దస్తగిరిస్వామి ఉరుసు అత్యంత వైభవంగా జరుగుతుంది. ఈ ఉరుసుకు నంద్యాల, కర్నూలు, కడప జిల్లాల నుంచే కాకుండా వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కోరిన కోర్కెలు తీర్చే స్వామి దస్తగిరి స్వామి అని ప్రత్యేక ఫాతేహాలు నిర్వహించారు. కమిటీ ఆదేశాల మేరకు బి. ఎం. షబ్బీర్ ఆధ్వర్యంలో వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాలు గత నాలుగు రోజుల నుంచి ఏర్పాటు చేశారు. ఉరుసు సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటుండడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎస్ఐ రమణయ్య ఆధ్వర్యంలో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.



# డోన్ అసమ్మతిని.. చక్కదిద్దిన బిసి..!

## : జిల్లాలో పార్టిని చక్కదిద్దే పనిలో బిసి విజయం



**నంద్యాల, మార్చి 24,ప్రభాతవార్తప్రతినిధి**
నంద్యాల జిల్లాలో తెలుగు దేశం పార్టి చెల్లా చెదరు కాకుండా చక్కదిద్దే పనిలోబిసి జనార్ధనడు విజయం సాదించారు. చివరి నిమిషము వరకు తనకే అలాగే జిల్లాలో మొదటి సారిగా పార్టి అద్యక్షులు టికెట్టు ప్రకటించి అనుకోని పరిస్థితుల దృశ్యము చేరి పోతున్న పార్టి నాయుడిని చేజారి పోకుండా ఏకంగా పార్టి అద్యక్షుల ముందు నిలిపి బిసి తన మార్కును సాదించుకున్నారు. వివరాలోకి వెల్లితే నంద్యాల జిల్లా బిసి జనార్ధనరెడ్డి అంటే తెలుగు దేశం పార్టి ఒక ప్రత్యేక స్థానము ఉంది. అయన పార్టి కోసం నిత్యము పోరాటము చేస్తునే తన నియోజక వర్గాంలో కూడా తనను తాను కాపాడు కుంటు ఇతర నియోజక వర్గాలో పార్టికి పూర్వ వైభవము తెస్తున్నారు. అలాంటిదే నేడు జరిగింది. నంద్యాల నియోజక వర్గ ంలో డోన్‌కు ఒక ప్రత్యేక స్థానము ఉంది, అక్కడ పార్టికి పూర్వ వైభవము కోసం గతంలో వైసిపికి మద్దత్తుదారుడుగా ఉన్న దర్మవరపు సుబ్బారెడ్డిని తెలుగు దేశం పార్టికి లాగి అక్కడ పార్టికి పూర్వ వైభవము తేవడానికి బిసి సపలీకృతుడు అయ్యాడు.అలాగే ఎన్నికల వేడి అరంభం కాక ముందే రాష్ట్రంలో మొదటి సారిగా తెలుగు దేశం పార్టి తరుపున 2024 ఎన్నికల అభ్యర్థిగా దర్మవరపు సుబ్బారెడ్డినిపార్టి అద్యక్షులు,అలాగే ప్రదాన కార్యదర్శి ప్రకటించారు దీనితో అక్కడ సుబ్బారెడ్డి తెలుగు దేశం పార్టికి పూర్వ వైభవము తెచ్చాడు. ఇలాంటి తరుణంలో ఎని ్నకల సమరము అరంభము అయింది.దీనితో అనుకోని కారణాల వల్ల అక్కడి టికెట్టును కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డికి కేటాయించారు దీనితో దర్మవరపు.సుబ్బారెడ్డి అలక వహించి తాను ఎన్నికల బరిలో ఉంటాను అంటు బహిరంగముగా ప్రకటించారు.దీనితో డోన్ పరిస్థితి పూర్తిగా మారి పోయింది.అక్కడ ముచ్చటగా మూడవ మారు బుగ్గన హాట్రిక్ సాదించడానికి రంగము సిద్దం అయింది.ఇలాంటి తరుణంలో డోన్ సమస్య బిసి భుజాన పార్టి వేసింది. దీనితో దానిని చక్కదిద్దే పనిలో బిసి పూర్తిగా సమయం కేటాయించి శనివారము అందులో విజయం సాదించాలరని చెప్పారు. టికెట్టు చేజారి పోయి పూర్తిగా డిప్రెస్‌లోకి వెల్లిన దర్మవరపు సుబ్బారెడ్డిని సముదాయించి పార్టి అద్యక్షులు నారాచంద్రబాబు ము ఒదు ఉంచారు. దీనితో ఎట్టకేలకు దర్మవరపు సుబ్బానెడ్డి బిసి మాటలకు తలోగ్గి పార్టి అద్యక్షులు నారాచంద్రబాబు నాయుడు మాటలు విన్నారు. దీనితో సమస్య పూర్తిగా పరిస్కారము అయింది, దీనితో పార్టి అద ్యక్షులు బిసిని అబినందించారు. అలాగే గతంలో తెలుగు దేశం పార్టిలో ఉండి 2019 ఎన్నికల్లో అనుకోని విదముగా పార్టికి దూరమైన చల్లా కుటుంబాని ఎలాగైన తిరిగి పార్టిలో చేర్చాలనే అలోచనలో కూడా బిసి సపలీకృతుడు అయ్యాడని చెప్పాలి.అందులో బాగంగా చల్లా కుటుంబులో నాల్గవ వ్యక్తి అయిన చల్లా విజయ బాస్కరరెడ్డిఅయన బావమర్ది అయిన మెట్ట రామిరెడ్డిని తిరిగి తెలుగు దేశం తీర్థము పుచ్చుకునే విదముగా చేయడములో కూడా బిసి పూర్తిగా విజయం సాదించారు. అలాగే త్వరలో ఎంతో ప్రాముఖ్యత కలిగిన మరికొందరిని తెలుగు దేశంపార్టి తీర్థము పుచ్చుకునేందు కు అవుకు మండలం నుండే ఉన్నారని విశ్వనీయంగా తెలుస్తోంది.వారు ఎవరు అనేది అతి త్వరలో రెండు మూడు రోజుల్లో తేలనుందని బిసి వర్గాలు తెలిపాయి

# మల్లన్న విరాళాల దాతలకు పూర్వం తీరు అమలు జరపండి



**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి24,ప్రభాతవార్త :** శ్రీశైలం మల్లన్నకు విరాళాలు అందించే దాతలకు పూర్వం తీరును అమలు జరపాలని దాతలు కోరుతున్నారు.గతంలో లక్ష రూపాయల విరాళం అందజేసిన దాతలకు శాశ్వత కాలంలో దర్శన భాగ్యం కల్పించేది అదికాస్త పది సంవత్స రాలు తగ్గించడం జరిగిందని ఓ దాత తెలిపారు.అదే విధంగా దాతల విరాళం కార్డును చూపిస్తే దేవస్థానం వారు సంవత్స రంలో ఒక మారు శ్రీస్వామివారి స్పర్శదర్శనం కల్పిస్తు వృద్ద మల్లికార్జనస్వామివారి దగ్గర అభిషేకం చెయించే అనవాయితీ కూడా ఉందని వివరించారు.అదికాస్తా దేవస్థానం కుదించి సంవత్స రంలో ఒక మారు కేవలం స్పర్శదర్శనం మాత్రమే కల్పించి వృద్ద మల్లికార్జునస్వామివారి వద్ద అభిషేకంకు అనుమతించడంలేదని పేర్కన్నారు.ఈక్రమంలోనే విరాళం ఇచ్చే దాతకు మొదటుగా గౌరవ మర్యాదలు కల్పిస్తున్నా ్నరే కాని తదుపరి దర్శనంకు వస్తే దాతలను క్యూకాంప్లేక్స్ లో గంటల తరబడి నిలువరించిన తదుపరి దర్శనంకు అనుమతించడం జరుగుతుందని పేర్కన్నారు.దాతలను దేవస్థానం వారు వీలైనంత త్వరగా దర్శనంకు వేళ్లేందుకు అవకాశం కలి ్పంచాలని,వృద్ద మల్లికార్జునస్వామివారి వద్ద అభిషేకం చేసుకునేందుకు అవకాశం కల్పించాలని దాతలు కోరుతున్నారు.

# భూహక్కు చట్టం పేరుతో ప్రజల స్థిరాస్థులను లాక్కునేందుకు జగన్ కుట్ర



**కర్నూలు న్యూసిటి, మార్చి 24, ప్రభాతవార్తః** భూహక్కు చట్టం పేరుతో ప్రజల స్థిరాస్థులను లాక్కునేందుకు జగన్‌రెడ్డి కుట్ర పన్నుతున్నారని, రాష్ట్ర ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందని కర్నూలు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బిటి నాయుడు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి సొంత జిల్లా ఒట్టిమిట్ట మండలం కొత్తమాధవరంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఆత్మహత్య చేసుకున్నారు. దీనికి జగన్‌రెడ్డి చేసిన చట్టమేనని బిటి నాయుడు పేర్కొన్నారు. కొత్తమాదవరంలో చేనేత కుటుంబానికి చెందిన పాల సుబ్బారావుకు చెందిన మూడు ఎకరాల భూమి వైసీపీ పార్టీకి చెందిన నాయకులు లాక్కుకోవడంతో మొత్తం కుటుంబం ఆత్మహత్యకు పాల్పడ్డారని ప్రజల ఆస్తులు ఏవిధంగా అన్యాక్రాంతం అవుతున్నాయో చెప్పడానికి ఇదోక క్లాసిక్ ఉదాహరణ అన్నారు. రాష్ట్రంలో సహజ వనరులను దోచుకున్న వైసీపీ వారు ఇప్పుడు ప్రజల స్థిరాస్థులపై పడ్డారన్నారు. ప్రజలు జగన్‌రెడ్డికి ఓటుతో బుద్దిచెప్పి వ్యవస్థలను కాపాడి ప్రజాస్వామ్యాన్ని రక్షించాలి. రెవిన్యూ రికార్డులు తారుమారు చేసి వైసీపీ ఏవిధంగా బీసీల భూములు లాక్కుంటూరో రాష్ట్రంలోని బీసీలు అర్థం చేసుకోవాలన్నారు. సుబ్బారావు మరణవాగ్మాలం చదువుతుంటే హృదయవిధారకంగా ఉందని వాపోయారు.

# వైసీపీ నాయకుడి మృతి

## - కుటుంబాన్ని పరామర్శించిన ఆర్థిక మంత్రి బుగ్గన



**బేతంచెర్ల, మార్చి24, ప్రభాతవార్త:** రాష్ట్ర ముస్లిం మైనార్టీ ఫైనాన్స్ కమిటీ సభ్యుదు వైస్ ఖాజా ఉసేన్ సోదరుడు,వైసీపీ నాయకుడు సయ్యద్ పీరా(59)అనారోగ్యంతో మృతి చెందారు.సమాచారం తెలుసుకున్న ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి సయ్యద్ పీరా భౌతికకాయానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని తెలియజేశారు.ఆయనతోపాటు వైసీపీ నాయకులు ఉన్నారు.

# జాతీయ రహదారిలో.. రెండు బైకులు ఢీ ఇద్దరు మృతి



**నంద్యాల క్రైం, మార్చి 24, ప్రభాతవార్తః** నంద్యాల శివారులో హైవే జంక్షన్ వద్ద రెండు బైకులు ఢీకొని రాజేష్ (18), ప్రసాద్‌రెడ్డి (28)లు సంఘటన స్థలంలోనే మృతిచెందారు. బైకులపై వెనుక కూర్చున్న మరో ఇద్దరికి తీవ్రగాయాలు అయి చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సంఘటన ట్రాఫిక్ సిఐ హుటాహుటిన ప్రమాదస్థలానికి చేరుకొని జరిగిన ప్రమాదంపై అరాతీసి విచారించారు. ఈమేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ ఇస్మాయిల్ తెలిపారు.

# రైతుల బలవన్మరణాలకు కారణం సిఎం జగన్‌రెడ్డే

## - టిడిపి ఎంఎల్‌ఏ అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి



**మాధవరం(మంత్రాలయం), మార్చి 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని రైతుల బలవన్మరణాలకు సిఎం జగన్‌రెడ్డే కారణమని టిడిపి కూటమి ఎంఎల్‌ఏ అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి విమర్శించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్‌రెడ్డి తెచ్చిన బలవంతపు చట్టం అమాయక రైతుల ప్రాణాలకు ముప్పుగా మారిందన్నారు.ఈ చట్టంతో రాష్ట్రంలో మరొక చేనేత రైతు కుటుంబాన్ని బలితీసుకుంది.వైసిపి పార్టీకి చివరన రైతుఅనే పేరుపెట్టుకొని రైతుల భూములు కబ్జాలకు పాల్పడడం,రైతుల ఆత్మహత్యలు చూసి మురిసిపోవడం ఒక్క వైసిపి పార్టీకే చెల్లిందన్నారు.జగన్ ప్రవేశపెట్టిన చట్టాలు బిసిలపై పెత్తన ం చెలాయించడానికే అన్నారు.కడప జిల్లా ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం గ్రామానికి చెందిన రైతు సుబ్బారావు భార్య పద్మావతి కెమార్తె వినయ అనేముగ్గురు రైతు కుటుంబ సభ్యులు పొలం సమస్య పరిష్కారం కాకపోవడంతో ఆత్మహత్యకు పాల్పడ్డారన్నారు.గత నాలుగున్నర సంవత ్సరాల కాలంలో ఉద్యోగులు గాని,నీ సొంత చెల్లెళ్ళకు రక్షణ ఇవ్వలేని మీరు రాష్ట్ర ప్రజలకు ఏమి రక్షణ కల్పిస్తారంటూ మండిపడ్డారు.కావున రైతు సుబ్బారావు కుటుంబ సభ్యుల ఆత్మహత్యకు కారకులైన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రఘునాథ్‌రెడ్డి,రామకృష్ణారెడ్డి,రాకేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచారంలో కెఇ శ్యాంబాబు

**వెల్దుర్తి, మార్చి24, ప్రభాతవార్త :** వెల్దుర్తి మండలంలో ఆదివారం పత్తికొండ నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ ఎమ్మెల్యే అభ్యర్థి కెఇ శ్యాంబాబు జిల్లా,మండల,గ్రామ తెదేపా నాయకులు,కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.మండలంలోని రత్నాపల్లి,యాదరాళ్ల,సర్వరాజపురం,రామళ్లకోట గ్రామాల్లో కెఇ శ్యాంబాబు ఇంటింటికి తిరుగుతూ తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా శ్యాంబాబు మాట్లాడుతూ రాబోవు రోజుల్లో వచ్చే ఎన్నికల్లో ప్రజలు తెదేపాను బలపరచాలన్నారు.చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.చంద్రబాబునాయుడును మరోసారి ముఖ్యమంత్రిని,తనను మీ ఎమ్మెల్యేగా గెలిపించాలని కెఇ శ్యాంబాబు ప్రజలను కోరారు.తమ పెద్దలు కెఇ క్రిష్ణమూర్తి,కెఇ ప్రభాకర్‌ను ఏ విధంగా ఆదరించి ఆశీర్వదించారో నన్ను అదేవిధంగా ఆశీర్వదించాలని ప్రజలను ఆయన వేడుకున్నారు.చిన్నారులకు చేయి ఊపుతూ,పెద్దలను నమస్కరిస్తూ అభివాదం చేస్తూ ఆయన ముందుకు సాగారు.ఆయా గ్రామాల్లో కెఇ శ్యాంబాబుకు పార్టీ నాయకులు,కార్యకర్తలు స్వాగతం పలికారు.ఈ కార ్యక్రమంలో జిల్లా తెదేపా నాయకులు బొమ్మిరెడ్డిపల్లి సుబ్బరాయుడు,మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్,నాయకులు యల్.నగరం విజయమోహన్‌రెడ్డి,పుల్లగుమ్మి నాగేశ్వరరెడ్డి,మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్,బొమ్మన రమాకాంత్‌రెడ్డి,మాజీ మండల అధ్యక్షులు సూదేపల్లి జయరాముడు,గుంటుపల్లి ఈదుల వెంకటరాముడు,వీరభద్రుడు,రత్నాపల్లి క్రిష్ణారెడ్డి,లక్ష్మీరెడ్డి, ఆనంద్,కొత్తూరు క్రిష్ణ,రామళ్లకోట రామక్రిష్ణఆచారి,దేశాయ్ మహీధర్‌రెడ్డి ,రామచంద్రనాయుడు, బజారు,రాజశేఖర్,గోవర్ధనగిరి గోపాల్,రాంబాబు,సూరి,ప్రసాద్,ముల్లా బషీర్ తదితరులు పాల్గొన్నారు.



# కాలనీలలో పర్యటించిన మున్సిపల్ కమీషనర్



**నందికొట్కూరు, మార్చి 24, ప్రభాతవార్త:** పట్టణంలోని కుమ్మరివీధి, పగిడ్యాల రోడ్డు కాలనీలలో మున్సిపల్ కమీషనర్ టి.సుధాకర్‌రెడ్డి విస్తృతంగా పర్యటించి సమస్యలపై స్తానికులను అడిగి తెలుసుకున్నారు. వేసవి కాలం కావడం వలన నీటి సరఫరాపై ఆరా తీసి వచ్చే నీటిని పొదుపుగా వాడుకోవాలని వృధా చేయవద్దని స్తానికులకు సూచించారు, అనంతరం పారిశుధ్యంపై స్తానికులు ఆయన దృష్టికి తేవడంతో స్పంధిస్తూ వెంటనే డ్రైనేజీలను శుభ్రం చేయిస్తానని, ఎవరు కూడ చెత్తను కాలువలలో వేయవద్దని పారిశుధ్యంపై ప్రతేక శ్రద్ద తీసుకుంటామని ఏదైన మాదృష్టికి తేవాలని కమీషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ సుస్థిర పాలనపై యువత ఆకర్శ..

## - 50 రోజులు కష్టపడండి ఐదు సంవత్సరాలు మీకందరికి సేవ చేస్తా : ఎమ్మెల్యే శిల్పా



**నంద్యాల క్రైం, మార్చి 24, ప్రభాతవార్తః** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ, అభివృద్ధి సుస్థిర పాలనై యువతను ఎంతో అకర్శించిందని వైఎస్సార్ పార్టీలో చేరేందుకు సుముఖత చూపిస్తున్నారని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. ఆదివారం 27వ వార్డు వైఎస్సార్‌సీపీ ఇంచార్జీ దేవనగర్ బాష, కౌన్సిలర్ మేస చంద్రశేఖర్, భాస్కర్, కంఠయ్య అధ్వర్యంలో వైఎస్సార్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈనెల 28న నంద్యాలలో నిర్వహిస్తున్న మేమంతా సిద్దం సభను దిగ్విజయం చేయాలని ఎమ్మెల్యే పిలుపు నిచ్చారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో యువత తమయొక్క శక్తిసామర్థా ్యలను వైసీపీ విజయానికి కృషిచేయాలన్నారు. రాష్ట్రంలో అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టి అమలుచేస్తు యువతకు ఆదర్శంగా నిలిచిందని దిశా నిర్దేశ్యాన్ని చేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డికి బాసటగా నిలవాలని పిలుపునిచ్చారు. సిద్దం సభలో మన సత్తాఏమిటో నిరూపించాలని తెలిపారు. నంద్యాల పట్టణంలోని శ్యాంనగర్, దేవనగర్, విసి కాలనీ ప్రాంతాలు గత ఎనో ్నసంవత ్సరాల నుండి కనీస వసతులు లేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో మాజీ మంత్రి శిల్పామోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన సందర ్భంగా ఈప్రాంతాన్ని విస్తృతంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు అన్ని మౌలిక వసతులుకల్పించారన్నారు. ప్రత్యేకంగా ఈమూడు ప్రాంతాల్లో ఉత్సాహవంతులైన యువత అత్యధికంగా రాజకీయాల వైపు ఆకర్శింపబడుతున్నారని వీరందరు జగనన్న నాయకత్వంలో సైనికులుగా పనిచేయాలన్నారు. కేవలం 50 రోజులు మాత్రమే ఎన్నికలకు సమయం ఉందని కష్టపడితే ఐదు సంవత ్సరాలు అందరికి సేవ చేసే భాగ్యం కల్పించాలని ఎమ్మెల్యే కోరారు. పార్టీలో చేరిన యువత శిల్పా కుటుంబ సభ్యులని ఎల్లప్పుడు శిల్పా ఇంటితలుపులు తెరిచి ఉంటాయన్నారు. మీ సమస్యలు పరిష్కరించేందుకు మేం సిద్ ్ధమని భరోసా ఇచా ్చరు. ఈకార్యక్రమంలో భాస్కర్, శ్రీను, దుర్గా, రవి, వెంకటేశ్వర్లు, పెద్ద దుర్గా, విజయ్, రమేష్, మౌలాలి, బాష వారి మిత్రబృందం పాల్గొన్నారు.

# ముస్లీంల ద్రోహి ముఖ్యమంత్రి

## - ఎంపీ అభ్యర్థి డా.బైరెడ్డి శబరి



**నంద్యాల విద్య, మార్చి 24, ప్రభాతవార్తః** రాష్ట్రంలో ఈ ఐదు సంవత ్సరాల వైసీపీ పాలనలో వారి పార్టీ ఎమ్మెల్యేలు,మంత్రులు లాభ పడ్డారు తప్పా ప్రజలకు ఏమాత్రం ఒరగబెట్టింది ఏమి లేదని టిడిపి ఎంపీ అభ్యర్థి డా.బైరెడ్డి శబరి పేర్కొన్నారు. ఆదివారం టిడిపి పార్టీ కార్యాలయంలో టిడిపి అభ్యర్థి ఎన్‌ఎండి ఫరూక్ అధ్వర్యంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి తాతిరెడ్డి తులసిరెడ్డి, పార్లమెంటు కార్యదర్శి ఎన్‌ఎండి ఫిరోజ్, ఎవిఆర్ ప్రసాద్, కాటంరెడ్డి తులశీశ్వర్‌రెడ్డి, టిడిపి నాయకులు గోవిందనాయుడు, కౌన్సిలర్ శ్రీదేవి, గౌరియాదవ్, త్రిలింగేశ్వర్‌రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ముస్లీంలకు వైసీపీ పార్టీ తీరని ద్రోహం చేసిందని నాలుగు శాతం రిజర్వేషన్లు కూడ ఎత్తివేయాలనే అలోచన చేసిన ఘనత వైసీపీ పార్టీదే అన్నారు. రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను ఈప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. నిరుద్యోగులను మోసపుచ్చిందన్నారు. ఏ ఒక్క పరిశ్రమ కూడ తీసుకురాలేకపోయిందన్నారు. ప్రస్తుతం ఉన్న ఎంపీ ఐదు సంవత ్సరాల కాలంలో ఏ ఒక్క ప్రాజెక్టును సందర్శించారా? పూర్తిచేశారా అంటూ ప్రశ్నించారు. అలగనూరు రిజర్వాయర్ ప్రాజెక్టు కుంగిపోయి నీరంతా ఎండుకపోయి అవస్థలు పడుతుంటే ఏ ఒక్కరోజైనా మంత్రులు, ఎంపీ గానీ సందర్శించారా అని ప్రశ్నించారు. పరిశ్రమలు వచ్చాయంటే టిడిపిలో వచ్చాయని అభివృద్ధి సాధ్యమయిందని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ పార్టీ ప్రజావ్యతిరేక ఉద్యమంలో కొట్టుకుపోతుందన్నారు. మంచి చేసే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని, ఎంపీగా, ఎమ్మెల్యేగా నంద్యాల పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలు, పార్లమెంటు స్థానాన్ని ప్రజల అధారాభిమానాలతో చంద్రబాబు అశీస్సులతో విజయం సాదిస్తామని అందుకు ప్రతికార్యకర్త, నాయకుడు శ్రమించి టిడిపి విజయానికి దోహదం చేయాలని ఆమె కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యర్తలు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారు పాల్గొన్నారు.

# టీడీపీకి పట్టం కట్టండి అరాచక పాలనకు స్వస్తి చెప్పండి - కోట్ల



**బేతంచెర్ల, మార్చి24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి కూటమికి పట్టంకట్టి కొనసాగుతున్న వైసీపీ అరాచక పాలనకు స్వస్తి పలకాలని డోన్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి అన్నారు.బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీలో భాగంగా ఆదివారం మండల పరిధిలోని బైనపల్లి, ఎంబాయి, మండ్ల వానిపల్లి, రుద్రవరం గ్రామాల్లో ఆయన పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రైతులను పట్టించుకున్న పాపానపోలేదన్నారు.సాగునీరులేక నియోజక వర్గంలో రైతులు ఇబ్బందులకు గురవుతుంటే ఆర్థిక మంత్రి మాత్రం వేసిన రోడ్ల పై తారువేసి అభివృద్ధి చేశానంటూ గొప్పలు చెప్పుకోవడం తప్ప చేసిందేమిలేదని ఆయన అన్నారు.టీడీపీ అధికారంలోకి వస్తే మ్యానిఫెస్టోలో ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాల ద్వారా రైతులతోపాటు అన్ని వర్గాలకు లబ్ది చేకూరుతుందని ఆయన అన్నారు.ప్రతిఒక్కరు ఈ అరాచక పాలనకు స్వస్తి పలికి సైకిల్ గుర్తు పై ఓటువేసి టీడీపీని గెలిపించాలని ఆయన కోరారు.అలాగే పట్టణంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డిని గెలిపించాలని టీడీపీ యువనాయకురాలు కోట్ల చిత్రమ్మ,పట్టణ అధ్యక్షురాలు ప్రసన్నలక్ష్మి,ఇతర నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు.ఆయా కార్యక్రమాల్లో కోట్ల గిరిధర్‌రెడ్డి,టీడీపీ మండల కన్వీనర్ యల్ల నాగయ్య,తిరుమలేష్ చౌదరి,బుగ్గన మాధవీరెడ్డి,రవీంద్ర నాయక్, మేకల నాగరాజు, లక్ష్మీనారాయణరెడ్డి, చంద్రశేఖర్ గౌడ్,రంగారెడ్డి గారి కృష్ణారెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, శివ,మధు, మోహన్‌గౌడ్, రంగారెడ్డి,సుమంత్,జనసేన నాయకులు చల్లా మద్దిలేటిస్వామి,శ్రీకంటి మధు, నాగరాజు, పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర సమగ్ర అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం..!

## - ఆలూరు వైసిపి అభ్యర్థి బుసినే విరుపాక్షి



**ఆస్పరి, మార్చి 24, ప్రభాతవార్త** రాష్ట్రం సమగ్ర అభివృద్ధి చెందాలంటే సిఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమవుతోందని ఆలూరు వైసిపి అభ్యర్థి బూసినే విరుపాక్షి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని చిరుమాన్‌దొడ్డి,శంకరబండ గ్రామాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు,నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ముందుగా ఆయా గ్రామాల్లోని వైసిపి నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు తాను భాధ్యత తీసుకుంటానని మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఆలూరు అసెంబ్లీ నుంచి వైసిపి తరుపున ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనను,ఎంపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న బివై రామయ్యలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలో సాగు,తాగునీటి సమస్య పరిష్కారంతో పాటు అభివృద్ధి చేసే భాధ్యత నాదే అన్నారు. మండలంలో తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రాజెక్టును నిర్మించి యుద్ద ప్రాతిపదికన చర్యలు తీసుకుంటానని తెలిపారు. గ్రామాల్లో ఎటువంటి సమస్యలు వచ్చినా తన దృష్టికి తీసుకురావాల న్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల యుద్దంలో 175/175 అసెంబ్లీ,25/25 పార్లమెంట్ స్థానాలు దేవుని దీవెనల వలన ప్రజల ఆశీస్సుల వలన పేదవాడి వైసిపి పార్టీనే గెలుస్తుందని విరుపాక్షి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పరి,చిప్పగిరి వైసిపి కన్వినర్లు పెద్దయ్య,మారెయ్య, ఎంపిపి సుంకర ఉమాదేవి, రామాంజనేయులు, చిరుమాన్ దొడ్డి,శంకరబండ సర్పంచ్‌లు నాగమ్మ, విజయలక్ష్మి,సొసైటీ చైర్మన్ కట్టెల గోవర్ధన్, అడ్వకేట్ హరిసర్వోత్తమరెడ్డి,వైసిపి కోకన్వీనర్ పురుషోత్తంరెడ్డి,జిల్లా కెడిసిసి డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర,జేసిఎస్ మండల కన్వీనర్ బసవ రాజు, మాజీ చైర్మన్ కేశవరెడ్డి, దత్తాత్రేయరెడ్డి, ఎంపిటిసిలు తిమ్మప్ప, రాధాకృష్ణ,బిణిగేరి సర్పంచ్‌లు వెంకటేష్,హరికృష్ణ, తోయాజాక్షప్ప, లక్ష్మీనారాయణ,పాండు,రాజన్నగౌడ్, శ్రీరాము లునాయుడు, శివ,లక్ష్మన్న, భీమన్న, ఎస్‌సి సెల్ జిల్లా సెక్రటరీ ఎల్లప్ప,జెడి రంగస్వామి, విజయకుమార్, రాజశేఖర్ నాయుడు, అలీభాష,ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు,మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సమయం వచ్చిన ఈ అధికారులకు బదీలీలు జరగవా...!

- : శ్రీశైలం నియోజకవర్గంలో పెవికల్ వీరుల విశ్వరూపానికి అడ్డుకట్టపడేనా
- : 5సంవత్సరాలు పూర్తికావచ్చిన రాజకీయ నాయకుల అడ్డదండలతో బదీలీలు జరిగని వైనం
- : శ్రీశైలం ప్రాజెక్టు ఐటిడిఏ శాఖ, ఇతర పలుశాఖలో పెవికల్‌వీరులకు మోక్షం ఎప్పుడు
- : ఈ అధికారులకు ఎన్నికల నిబందనలు వర్తించవా

**ఆత్మకూరు మార్చి24, ప్రభాతవార్త:** ప్రతి ఉదో ్యగికి ప్రభుత్వ శాఖలో పనిచేసే అధికారులకు ప్రతి ఒక్కరికి నిబందనలు ఒకే విదంగా అమలు అవుతూ వస్తునే ఉంటాయి. అధికారం ఉన్నప్పుడు రాజకీయ నాయకుల అండదండలతో కొందరిని బదీలీలు చేయకుండా నియోజకవర్గంలో పెవికల్ వీరుల ప్రభుత్వ కార్యాలయాలకే అత్తుక పోయారు. వీరికి ప్రభుత్వ నిబందనలు ఎందుకు వర్తించవు అంటూ పలువురు ఉదో ్యగ సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్నికల సమయం అసన్నమైంది. కోడ్ అమలులోకి రావడంతో కొంత మంది అధికారులు కార్యాలయాలకే పరిమితమై ఎన్నికల్లో తమ అదినేత గెలుపు కోసం అధికారులు కీలకంగా పోషించనున్నారు. ప్రస్తుతం మండల అభివృద్ధి శాఖలో డివిజన్ పరిధిలో విధులు నిర్వహిసు ్తన్న ఓ మహిళ అధికారిని రాజకీయ నాయకుల అండదండలతో బదిలీ జరిగిన ఆమెను శ్రీశైలం నియోజకవర్గం నుంచి పంపించేందుకు అధికారులు మొగ్గు చూపడం లేదు. శ్రీశైలం ఐటిడిఏ ప్రాజెక్టు కార్యాలయం పరిధిలో ఇద్దరు అధికారులు ఒక అధికారి సంవత్సరాలు తరబడి అదే కూర్చికి పరిమితమైయ్యారు. మరో అధికారి ఐదు సంవత్స రాలు పూర్తి కావస్తున్నప్పటికి ఆ అధికారికి బదిలీ కావడం లేదు. కేవలం ఈ అధికారులకు రాజకీయ నాయకులు అండదండలు ఉంటూ అతి సన్నితంగా స్నేహితులు కావడం మరో విశేషం. ఏదిఏమైన్నప్పటికి ఎన్నికల సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ శాఖలో అధికారులకు బదీలీలు జరిగిన్నప్పటికి శ్రీశైలం నియోజకవర్గంలో ప్రభుత్వ శాఖలో ఎన్నికల్లో ఎందుకు బదీలీలు చేయలేదో ఉన్నతాధికారులు చెప్పాల్సి ఉంది. ఈ అధికారులను బదీలీలు చేయకపోతే నాగరికతకు దూరంగా ఉంటున్న చెంచు గిరిజనుల ఓట్లను ప్రభావితం చేసే సత్తా ఈ అధికారుల దగ్గర ఉండడం విశేషం. ఇలాగే కొనసాగిస్తే కొంత ఓటు బ్యాంకు కోల్పోయే ప్రమాదం ప్రతిపక్ష పార్టీ నేతలకు ఎంతైన ఉందని చెప్పవచ్చు. ఏదిఏమైన్నప్పటికి ప్రభుత్వ శాఖలో సంవత్స రాల తరబడి పెవికల్ వీరులా కూర్చిలకే పరిమితమైన అధికారులపై ఎన్నికల నిబందనలు వర్తిస్తాయో లేదా వేచిచూద్దాం.